వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 86 విశాఖపట్నం, 08 జనవరి 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00



వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345


## జీ -20 సదస్సు నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మార్చి 28,29 తేదీల్లో జరగబోవు జీ -20 సదస్సుకు పక్కాగా ఏర్పాట్లు గావించడం జరుగుతుందని మున్సిపల్ ఎడ్మినిస్ట్రేషన్ యండ్ అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, వై.శ్రీలక్ష్మి అన్నారు. శనివారం మధ్యాహ్నం విఎమ్‌ఆర్డీఏ సమావేశ మందిరంలో ఆమె విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన రెడ్డి ఆదేశాల మేరకు మార్చి నెల 28,29 తేదీల్లో జరిగే ఈ సదస్సుకు సంబంధించి, నిర్వహణ ఏర్పాట్ల పై అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సదస్సుకు సుమారు 45 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా 100 నుండి 150 వరకు ప్రతినిధులతో పాటు మన రాష్ట్రం నుంచి సుమారు 50 మంది వరకు ఈ సదస్సులో పాల్గొంటారని తెలిపారు. వివిధ దేశాల నుండి వచ్చే ప్రతినిధులను ఆకట్టుకునేలా విశాఖ నగరాన్ని సుందరీకరణ చేస్తున్నామన్నారు. వివిధ టూరిస్ట్ ప్రదేశాలతో పాటు ప్రాచీన ప్రాచుర్యం కలిగిన ప్రదేశాలను సుందరీకరించడం జరుగుతుందన్నారు. వారికి అర్థమయ్యే భాషలో తెలిపేందుకు ట్రాన్స్ లేటర్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ జీ -20 సదస్సు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ఇందులో బాగంగా 8 జిల్లా కమిటీలను ఏర్పాటు చేసామన్నారు. ఈ కమిటీలు స్టేట్ లెవెల్ కమిటీలతో అనుబంధంగా పని చేస్తాయన్నారు. జిల్లాలో ప్రముఖంగా 10 టూరిస్ట్ ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు. పోర్టు, నేవీ అధికారుల సహకారంతో జీ -20 సదస్సు ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు.

పోలీస్ కమీషనర్ సి.హెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ వివిధ దేశాల నుంచి వచ్చే ప్రతినిధులకు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షంచడంతో పాటు రెండు రోజుల పాటు వారు సంచరించే ప్రాంతాలలో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పటిష్టమైన భద్రతను కల్పించడం జరుగుతుందన్నారు.

ఎఎస్ఆర్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అరకు బొర్రాలను టూరిస్ట్ ప్రాంతాలుగా సుందరీకరణ చేస్తున్నామన్నారు. వీటి సందర్శనకు వచ్చే వివిధ దేశాల ప్రతినిధులకు ట్రైబల్ కల్చర్ మరియు కళలను నిర్వహించడం ద్వారా అతిధులకు ఇది ఒక తీపి గుర్తుగా ఉండేలా ఏర్పాట్లు చేస్తామన్నారు.

జీవియంసి కమీషనర్ పి.రాజాబాబు మాట్లాడుతూ జీ -20 సదస్సుకు సంబంధించి నగరంలో ఏర్పాట్లు చేయడంతో పాటు నగరాన్ని సుందరీకరణ పనులు చేపట్టడం జరుగుతందన్నారు. విదేశీ ప్రతినిధులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు, సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

అంతకుముందు స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి, ఎఎస్ఆర్ జిల్లా, విశాఖ జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ఆర్ & బీ, విఎమ్‌ఆర్డీఏ, మున్సిపాలిటీ సంబంధిత శాఖల అధికారులతో జీ -20 సదస్సు ఏర్పాట్లకు సంబంధించి సమీక్షను నిర్వహించి ఆదేశాలను జారీ చేశారు.

## గర్భాశయ కేన్సర్ ను అరికట్టేందుకు చర్యలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గర్భాశయ కేన్సర్ ను నిరోధించడానికి రాష్ట్రప్రభుత్వం చర్యలు చేపడుతుందని రాష్ట్ర ఆరోగ్య , వైద్యవిద్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి శ్రీమతి విడదల రజిని అన్నారు. శనివారం ఉదయం స్థానిక మహాత్మాగాంధీ కేన్సర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ప్రతి సంవత్సరం గర్భాశయ కేన్సర్ సుమారు 1.25 లక్షల మంది మహిళలకు సోకుతుందని, అందులో సుమారు 75వేల మంది వరకు చనిపోతున్నారని ఇటువంటి మహామ్మారిని అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం , ఎ.ఎ.పి.ఐ. వారి సహకారంతో గర్భాశయ కేన్సర్ ను అరికట్టే చర్యలలో భాగంగా ఈ రోజు సుమారు 100 మంది 9నుండి 14సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. తదుపరి రెండవ డోసును 6 నెలలు తరువాత వేయడం జరుగుతుందన్నారు. వీటి విలువ సుమారు రూ 8000/- వరకు ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే పేద విద్యార్థులకు ఈ వ్యాక్సినేషన్ అందించడం జరుగుతుందన్నారు.

జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ గర్భాశయ కేన్సర్ ను నిరోదించడానికి రాష్ట్రప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందన్నారు. అందులో భాగంగా ఎ.ఎ.పి.ఐ. అమెరికా వారు మన జిల్లాలో వ్యాక్సినేషన్ ను ఉచితంగా అందించడం శుభ పరిణామన్నారు. ప్రతి ప్రభుత్వ ప్రవేట్ స్కూల్ లో చదువుకొనే ఆడపిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే తల్లిదండ్రులకు వ్యాధి పట్ల , వ్యాక్సినేషన్ పై చైతన్య పరచాలన్నారు.

ఎ.ఎ.పి.ఐ. ప్రెసిడెంట్ డా.రవికొల్లి మాట్లాడుతూ గత 40సంవత్సరాలుగా అమెరికాలో ఉంటూ డాక్టర్ను అసోషియేషన్ ద్వారా హెచ్.పి.వి వ్యాక్సిన్ ను గత సంవత్సరం మొదలు పెట్టామని, ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మహాత్మాగాంధీ కేన్సర్ ఆసుపత్రిలో ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టామన్నారు.

ఈ సందర్భంగా జిల్ల కలెక్టర్ మొదటిగా విద్యార్థులకు వ్యాక్సిన్ వేసారు. అనంతరం మంత్రి జిల్లా కలెక్టర్ తో కలిసి బ్లడ్ కేన్సర్ తో చికిత్స పొందుతున్న కీర్తన అనే చిన్నారిని పరమార్శించారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి.సత్యన్నారాయణ, నగర మేయర్ హరి వెంకట కుమారి, వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల , మహాత్మాగాంధీ కేన్సర్ ఆసుపత్రి & రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ మేనేజింగ్ డైరక్టర్ డా.వి.మురళీ కృష్ణ, విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నగర మేయర్‌చే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంఖుస్థాపన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో విశాఖ నగరం ఎంతో అభివృద్ధి చెందుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె జోన్-5, 44 వ వార్డు పరిధిలోని ముస్లిం తాటిచెట్ల పాలెంలో సుమారు రూ.45.84 లక్షల అంచనా వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కే కే రాజు, వార్డు కార్పొరేటర్, వైఎస్ఆర్ సిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావులతో కలిసి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమం అమలు జరుగుతుందన్నారు. నేడు రూ.45.84 లక్షల రూపాయలతో తాటిచెట్ల పాలెం లోను కమ్యూనిటీ హాల్ శంఖుస్థాపన చేయడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఇంజనీర్

(మిగతా 2లో)

## స్టీల్‌ప్లాంట్ సీఎండీతో ఐఎస్‌టీడీ బృందం భేటీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైజాగ్ స్టీల్ సీఎండీ, ఐఎస్‌టీడీ అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ అయిన అతుల్ భట్‌తో విశాఖపట్నం చాప్టర్ మేనేజింగ్ కమిటీ సభ్యులు(ఐఎస్‌టీడీ) సభ్యులు భేటీ అయ్యారు. ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. హెచ్‌ఆర్ నిపుణుల ప్రయోజనం కోసం ఆర్‌ఐఎన్‌ఎల్‌తో కలిసి నిర్వహించగల కార్యక్రమాలపై చర్చించారు. త్రైమాసిక మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు, ఇతర హెచ్‌ఆర్ సంబంధిత కార్యకలాపాలను నిర్వహించాలని చాప్టర్ ఛైర్మన్ డాక్టర్ ఓఆర్‌ఎం రావు ప్రతిపాదించారు. ఎండీపీలకు సంబంధించిన అంశాలు, కార్యకలాపాలపై చర్చించారు. తదుపరి కార్యాచరణ ప్రణాళిక గురించి సలహా ఇచ్చేందుకు ఆర్‌ఐఎన్‌ఎల్‌లో ఎంసీ సభ్యుల కోసం

(మిగతా 2లో)

## ప్రజలందరికీ అందుబాటులో ఆధునిక చేపల మార్కెట్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర మత్స్య, పాడి, పశు గణాభివృద్ధి, డైరీ శాఖ మంత్రి డా.సిదిరి అప్పలరాజు అన్నారు. శనివారం ఉదయం విశాఖ ఫిషింగ్ హార్బర్ లో రూ .2.75 కోట్లతో నిర్మించిన ఆధునిక పరిశుభ్రమైన చేపల మార్కెట్ భవనమును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ఆధునిక పరిశుభ్రమైన చేపల మార్కెట్ భవనం ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని, 116 మంది మత్స్యకారులు చేపలు అమ్ముకునేందుకు వీలు పడుతుందని అన్నారు . ఈ మార్కెట్ ఫిషరీస్ డిపార్ట్మెంట్ అనుసంధానంతో నిర్వహిస్తారని తెలిపారు. మత్స్యకార భరోసా, మోటర్ బోట్లకు డీజిల్ సబ్సిడీ వంటి పథకాలతో ఎంతోమంది మత్స్యకారులు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు .మత్స్యకారులు ముందుకు వచ్చి డొమెస్టిక్ ఫిష్ మార్కెటింగ్,కేజ్ కల్చర్ , లైఫ్ ఫిష్ వెండింగ్ యూనిట్లు మొదలుపెట్టే వారికి ప్రభుత్వం సబ్సిడీ, స్థలము మంజూరు చేసి ప్రోత్సహిస్తారని అన్నారు . ఆధునిక పరిశుభ్రమైన చేపల మార్కెట్ను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున మాట్లాడుతూ సుమారు 10,000 కుటుంబాలు

(మిగతా 2లో)




(మొదటి పేజీ తరువాయిలు)

## నగర మేయర్‌చే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంఖుస్థాపన

అధికారులను, సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. అభివృద్ధి ధ్యేయంగా నిత్యం ప్రజల మధ్య ఉండే ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వారికి కావలసిన మౌళిక వసతులుతో పాటు సంక్షేమ పథకాలు కల్పించేందుకు అనునిత్యం బాణాల శ్రీనివాసరావు కృషి చేస్తున్నారని మేయర్ కొనియాడారు. వార్డులో పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్తు మొదలైన సమస్యలను వెంట వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర రావు, కార్యనిర్వహక ఇంజనీర్ శ్రీనివాసరావు, సచివాలయం సెక్రటరీలు, వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ సీఎండీతో ఐఎస్‌టీడీ బృందం భేటీ

సమావేశానికి అధ్యక్షత వహించాల్సిందిగా సీఎండీని అభ్యర్థించారు. ఐఎస్‌టీడీ గౌరవ కార్యదర్శి డాక్టర్ హేమ యడవల్లి విశాఖపట్నం చాప్టర్ ద్వారా ఈ-జర్నల్‌ను ప్రారంభించడం గురించి ప్రస్తావించారు. జర్నల్ మొదటి సంచికకు సందేశం ఇవ్వాలని ఆమె అభ్యర్థించారు. అందుకు ఆయన సమ్మతించారు.

## ప్రజలందరికీ అందుబాటులో ఆధునిక చేపల మార్కెట్

ఫిషింగ్ హార్బర్ లో రోజువారి చేపలు,రొయ్యలు విక్రయం చేస్తూ జీవనోపాధి పొందుతున్నారని , వాటిని విక్రయించేందుకు స్థలము పరిశుభ్రంగా ఉండడం లేదని విక్రయదారులు అభిప్రాయం వ్యక్తం చేశారని,అందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధునిక పరిశుభ్రమైన చేపల మార్కెట్ నిర్మించడం జరిగిందని అన్నారు . ఈ అధునిక పరిశుభ్రమైన చేపల మార్కెట్ వలన మత్స్యకారులు మంచి లబ్ధి పొందుతారని తెలిపారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ఎంతోకాలంగా మత్స్యకారులు ఎదురుచూస్తున్న ఆధునిక పరిశుభ్రమైన చేపలమార్కెట్ భవనం ప్రారంభించామని అన్నారు. ఈ ఆధునిక

చేపల మార్కెట్ మత్స్యకారుల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఫిషరీస్ చైర్మన్ కోలా గురువులు, జె డి ఫిషరీస్ టీ సుమలత, ఫిషరీస్ డైరెక్టర్ విజయ్ చంద్ర, మెకనైజ్డ్ బోట్ అసోసియేషన్ ప్రతినిధులు , వార్డ్ కార్పొరేటర్లు , మత్స్యకార మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండగను పురస్కరించుకొని పూజలు



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): రానున్న సంక్రాంతి పండగను పురస్కరించుకొని 12వ వార్డు పెద గదిలి కుటుంబ సభ్యులు ఇలవేల్పుగా కొలుస్తున్న గుర్రప్ప తల్లి పూజ కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెదగదిలి అంబేద్కర్ యువజన సేవా సంఘం అధ్యక్షులు బుడుమూరి గోవింద్ పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. ప్రతి ఏటా సంక్రాంతి పండుగ సందర్భంగా పెద గది లి కుటుంబ సభ్యులు మొదటగా చేసే పూజ గురప్పతల్లి పూజ అని పేర్కొన్నారు. అనంతరం ప్రసాదాలు స్వీకరిస్తారు.

## జగనన్న ప్రభుత్వంలో రాష్టం అభివృద్ధి : అక్కరమాని విజయనిర్మల



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13వ వార్డు పరిధి సచివాలయం-4 లో గల శివాజీ నగర్-1 లో వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరై ప్రతిగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా జగనన్న ప్రభుత్వంలో ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు ముఖ్యంగా జగనన్న ప్రభుత్వంలో సచివాలయానికి అభివృద్ధి నిధులు 20 లక్షల రూపాయలు మంజూరి చేస్తున్నారని ఆ నిధులతో ప్రతి ఏరియాలో కూడా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణ చేస్తున్నారని నిజానికి జగనన్న ప్రభుత్వంలో ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు

ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, ఆర్పీలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జీవో నెం. 1పై బొత్స వివరణాత్మక పత్రికా సమావేశం



ఏపీలో చంద్రబాబు సభల్లో తొక్కిసలాట ఘటనల నేపథ్యంలో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 1పై దుమారం కొనసాగుతోంది. ముఖ్యంగా చంద్రబాబు కుప్పం టూర్ లో పోలీసులు ఆయన్ను అడ్డుకున్న నేపథ్యంలో టీడీపీతో పాటు ఇతర విపక్షాలు, మీడియా జీవో నంబర్ 1పై దుమ్మెత్తిపోస్తున్నాయి. దీంతో మంత్రి బొత్స సత్యనారాయణ ఇవాళ స్పందించారు.

గత మూడు, నాలుగురోజులుగా చంద్రబాబు, ఆయన తోక పార్టీలు, పచ్చమీడియా జీవోనెంబర్1 పై అదేపనిగా గగ్గోలు పెడుతున్నాయని బొత్స ఆరోపించారు. ప్రతిపక్షాల గొంతునొక్కేందుకు ప్రభుత్వం ఈ జీవోను తెచ్చిందంటూ విమర్శలు చేస్తున్నారన్నారు. ఇలా మాట్లాడుతున్నవారంతా ఆ జీవోను పూర్తిగా చదివారా..? చదివిన వాళ్లు ఏం అర్థం చేసుకున్నారని ప్రశ్నించారు. ఆ జీవోలో ఎక్కడైనా బహిరంగ సభలు, రోడ్‌షోలు నిర్వహించడానికి వీల్లేదని ఉందా..? లేదుకదా.. మరి, ఎందుకు పనిగట్టుకుని రాద్ధాంతం చేస్తున్నారన్నారు.

చంద్రబాబు ఈ రాష్ట్రంలో పర్యటిస్తుంటే.. ఆయన వెంట ప్రజలు లక్షలాదిగా వెంబడిస్తుంటే ప్రభుత్వం ఏదో అడ్డుపడుతుందని నానా యాగీ చేయడానికి సిగ్గుగా లేదా..? అని బొత్స ప్రశ్నించారు. చంద్రబాబు, మిగతా ప్రతిపక్షాలు వారి రాజకీయ లబ్ధికోసం ఏవేవో అబద్ధాలు, అవాస్తవాలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఒక జీవోను విడుదల చేస్తే.. దాన్ని పూర్తిగా కూలంకషంగా చదివి ప్రజలకు అర్థమయ్యేరీతిగా సమాచారమివ్వడమనేది మీడియా బాధ్యత కాదా అని బొత్స అడిగారు. చంద్రబాబుకు వత్తాసుపలికే మీడియా తన బాధ్యతను మరిచి ప్రజల్లోకి తప్పుడు సమాచారాన్ని పంపుతుందని ఆక్రోశం వెళ్లగక్కారు.

జాతీయ, రాష్ట్ర రహదారుల్లోనూ, రోడ్డుమార్జిన్‌లలో బహిరంగ సభలు నిర్వహించరాదని.. అత్యవసర పరిస్థితుల్లో, ఆ కార్యక్రమాలు జరుపుకోవాలనుకుంటే మాత్రం ప్రభుత్వ అనుమతులతో నిర్దేశించిన ప్రాంతాల్లో జరుపుకోవాల్సి ఉందనేది జీవో సారాంశమని బొత్స తెలిపారు. ఇంత స్పష్టంగా ఉన్న సమాచారాన్ని పచ్చమీడియా కావాలని వక్రీకరించడం ఏవిధంగా చూడాలి..? ఇలాంటి రాతల్ని, ఎత్తుగడల్ని ప్రజలు ఆమాత్రం అర్థం చేసుకోలేరనేది పచ్చమీడియా భ్రమ మాత్రమేనని బొత్స అన్నారు.

పచ్చమీడియా టీవీలు, పత్రికలు చంద్రబాబు జవసత్వాలను జాకీలెత్తి పైకిలేపుదామని ఎంత ప్రయత్నించినా.. వాళ్ల ప్రయత్నాలు బూడిదలో పోసిన పన్నీరే అని బొత్స విమర్శించారు. అసలు ప్రభుత్వం ఈ జీవో నెంబర్.1 తేవడానికి కారణం చంద్రబాబేనన్నారు. ఆయన కందుకూరు, గుంటూరులో చేసిన దుర్మార్గమైన సభల వల్లే కదా..? ఆయనను ఆకాశానికెత్తే మీడియాకు ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. టీడీపీని, పార్టీ కార్యక్రమాలను తాను నడపలేను అనుకుంటే.. చంద్రబాబును హైదరాబాద్‌కు వెళ్లి ఇంట్లో కూర్చోమనండన్నారు. అంతేగానీ, ప్రభుత్వం మీద ఏడ్చి.. ప్రభుత్వం మీద దుమ్మెత్తి పోస్తూ.. ప్రభుత్వ జీవోలను సాకుగా చూపించి రాద్ధాంతం చేయడమెందుకు..? అని అడిగారు. ప్రభుత్వ చట్టాలు, జీవోలనేవి అధికారపక్షానికి ఒకటి, ప్రతిపక్షాలకు వేరొకటి అంటూ ఉండవు. ప్రజల తరఫున రక్షణ, వారికి అసౌకర్యం కలిగించకుండా చూసుకోవడం ప్రభుత్వం బాధ్యత. చట్టాలు, జీవోలను అందరూ గౌరవించాల్సిందేనన్నారు.

నేనేదో సభ పెట్టానని.. ఈ జీవో మంత్రికి వర్తించదా.. అని చంద్రబాబు బరితెగించి మాట్లాడుతున్నారని, మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహావిష్కరణకు హాజరై వెళ్లిపోయానని బొత్స క్లారిటీ ఇచ్చారు. ఆ తర్వాత విగ్రహావిష్కరణ కమిటీ ర్యాలీ చేసుకున్నారు. వాళ్లుకూడా ఎక్కడా రూల్స్ అతిక్రమించలేదన్నారు. చంద్రబాబు ప్రతీది సానుభూతి పొందాలని, ప్రతి అంశాన్నీ తన రాజకీయలబ్ధికి వాడుకునేంత మేధావితనాన్ని ఈ రాష్ట్రంలో ఏ నాయకుడు చేయలేదన్నారు. ఈరోజు పర్యటనల పేరిట బాబు పెద్దపెద్ద మాటలతో ఆయనో దైవాంశ సంభూతుడిలా మాట్లాడితే ప్రజలు నమ్ముతారేమోననే భ్రమలో బతుకుతున్నాడన్నారు. ఆయన గురించి, ఆయన రాజకీయ ఎత్తుగడల గురించి ఈ రాష్ట్రంలో ప్రజలందరికీ ఏనాడో తెలిసిపోయిందన్నారు. అందుకే 2019లో ఓడించి ఇంట్లో కూర్చొబెట్టారన్నారు. చంద్రబాబు రాజకీయ లబ్ధికోసం అమాయక ప్రజలు చనిపోతుంటే.. ప్రభుత్వం చూస్తూ ఊరుకోమంటారా..? అని ప్రశ్నించారు.

# స్వయం సహాయక సంఘాల మహిళలకు చరిత్రలో నిలిచిపోయేలా వస్త్ర తయారీ యూనిట్లు




సామర్లకోట/కాకినాడ, (విశాఖ సమాచారమ్): స్వయం సహాయక సంఘాల మహిళలకు సుస్థిర ఆదాయం లభించేలా చరిత్రలో నిలిచిపోయేలా డిజైనింగ్ వస్త్ర తయారీ యూనిట్లు, చేయూత మహిళా మార్టులు వంటి వాటిని ఏర్పాటు చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా పేర్కొన్నారు. ఆధునిక పరిజ్ఞానంతో వస్త్రాల తయారీకి అన్ని సౌకర్యాలు ఒకేచోట అందుబాటులో ఉండే కామన్ ఫెసిలిటీ యూనిట్ను సామర్లకోట, టీటీడీసీలో కలెక్టర్ శనివారం ప్రారంభించారు. మండల సమాఖ్యలు ఏర్పాటుచేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించి, వస్త్ర లోగోను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా సమాఖ్య సమావేశంలో పాల్గొన్నారు. స్వయం సహాయక సంఘ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అనుసరించాల్సిన విధానాలను కలెక్టర్ సూచించారు. నాణ్యతతో సరైన సమయంలో వస్త్రాలను అందించడం ద్వారా వస్త్ర యూనిట్కు మంచి పేరు వస్తుందన్నారు. అప్పుడే ఆర్డర్లు పెరుగుతాయన్నారు. కొద్ది రోజుల్లోనే రూ. 2 కోట్ల నుంచి రూ. 3 కోట్ల వరకు ఆర్డర్లు వచ్చే అవకాశముందన్నారు. రాష్ట్రం మొత్తంమీద చూస్తే జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ స్థాయి మౌలిక వసతులతో వస్త్ర తయారీ యూనిట్ ఏర్పాటుకావడం ఇదే మొదటిసారని పేర్కొన్నారు. ఈ యూనిట్ ఏర్పాటు కావడానికి కృషిచేసిన వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. మార్కెట్లో పోటీని తట్టుకొని నెం.1గా యూనిట్ను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సూచించారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కోవిడ్ తర్వాత రాష్ట్రంలోనే తొలిసారిగా గతేడాది అక్టోబర్లో కాకినాడలో ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్ ట్రేడ్ ఫేర్ను ఏర్పాటు చేశామని.. ఇందులో కోటి రూపాయలకు పైగా విలువైన అమ్మకాలు జరిగాయని తెలిపారు. ఎస్హెచ్జీ మహిళలు గ్రూపు ద్వారా పొందిన రుణాన్ని బాగా సద్వినియోగం చేసుకొని ఎదిగేందుకు కృషిచేయాలన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రైవేటు వస్త్ర తయారీ యూనిట్ కంటే ఈ యూనిట్లో మెరుగైన మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘ మహిళలకు ఆర్థికంగా మద్దతుగా నిలిచేందుకు జిల్లా సమాఖ్య ద్వారా ఏర్పాటు చేసిన ఈ వస్త్ర తయారీ యూనిట్ దోహదం చేస్తుందన్నారు. స్వయం సమృద్ధి నమూనాలో పనిచేసే ఈ యూనిట్లో 120 వరకు అత్యాధునిక స్టిచింగ్ మెషీన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే 12,000 యూనిఫాంలకు ఆర్డర్ వచ్చినట్లు వెల్లడించారు. ఆదాయం పెరిగేందుకు వీలుగా ఎస్హెచ్జీ మహిళలకు అత్యాధునిక మెషీన్ల ద్వారా వస్త్రాలు ఉత్పత్తి చేసేందుకు అవసరమైన శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎస్హెచ్జీ మహిళల సారథ్యంలో యు.కొత్తపల్లి మండలం, ఉప్పాడలో ఒకటి, తొండంగి మండలం, ఎ.కొత్తపల్లిలో మరొకటి చేయూత మహిళా మార్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఇలాంటి మార్టులు కాకినాడలో ప్రారంభమైనందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలను ఆర్థిక సాధికారత దిశగా నడిపించేందుకు క్లస్టర్ విధానంలో కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, వికాస పీడీ కె.లచ్చారావు, జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ జి.సంధ్యారాణి, ఎస్హెచ్జీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.


| | |
|---|---|
| పంచాంగం | ఆదివారం 08-01-2023<br>శుభకృత్ నామ సంవత్సరము<br>దక్షిణాయణం హేమంత రుతువు<br>పుష్య మాసం |
| తిథి | : బ. విదియ పూర్తి |
| నక్షత్రం | : పుష్యమి తె. 04.43 |
| వర్జ్యం | : ఉ. 10.59 ల 12.43 వ |





సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## బిర్యానీ తిని యువతి మృతి

**కసరగడ్:** గడిచిన 2022కు వీడ్కోలు... కొత్త సంవత్సరం 2023కు ఆహ్వానం పలికే సందర్భంలో అందరిలానే ఓ యువతి ఆనందంగా గడిపింది. డిసెంబర్ 31న తనకు ఇష్టమైన బిర్యానీని ఆన్‌లైన్ ఆర్డర్ ద్వారా తెప్పించుకుని తిన్నది. దురదృష్టవశాత్తూ ఆ బిర్యానీయే యువతి ప్రాణాలను హరించిన విషాదకర ఘటన కేరళలో వెలుగుచూసింది.


కసరగడ్‌కు సమీపంలోని పెరుంబలాకు చెందిన 20 ఏళ్ల యువతి అంజు శ్రీపార్వతి డిసెంబర్ 31న రొమన్సియా అనే రెస్టారెంట్ నుంచి కేరళలో లభ్యమయ్యే 'కొజిమంతి' అనే బిర్యానీని ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసింది. డెలివరీ వచ్చాక ఇష్టంగా ఆరగించింది. అయితే బిర్యానీ తిన్న తర్వాత అస్వస్థకు గురై ఆస్పత్రి పాలైంది. డిసెంబర్ 31 నుంచి చికిత్స పొందుతూ శనివారం ఉదయం (జనవరి 7న) చనిపోయిందని పోలీసులు చెబుతున్నారు. అంజు శ్రీపార్వతి మృతికి బిర్యానీయే కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారని పోలీసు పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఫిర్యాదు నమోదు చేశామని, ఫోరెన్సిక్ రిపోర్ట్ ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు. కాగా కలుషిత ఆహారానికి గురైన యువతి అంజుకి తొలుత ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో కర్ణాటక మంగళూరులోని మరో హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స ఆమె కన్నుమూసిందని కుటుంబ సభ్యులు చెప్పారు.

ఈ ఘటనపై కేరళ ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జి స్పందించారు. ఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు. రిపోర్ట్ అందించాలంటూ ఫుడ్ సేఫ్టీ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసినట్టు వెల్లడించారు. యువతికి అందించిన ట్రీట్‌మెంట్ సహా అన్నింటినీ డీఎంవో పరిశీలించనున్నారని వివరించారు. ఎఫ్ఎస్ఎస్ఏ నిబంధనల ప్రకారం ఆహార కలుషితం వెలుగుచూసిన హొటల్స్ లైసెన్స్ రద్దవుతుందని ఆమె తెలిపారు. కాగా కేరళలో వరుసగా వెలుగుచూస్తున్న కలుషిత ఆహారం కేసులు అక్కడ ఆందోళనలు కలిగిస్తున్నాయి. ఈ వారం ఆరంభంలో కలుషిత ఆహారానికి కొట్టాయం మెడికల్ కాలేజీలో పనిచేసే ఓ నర్సు మృత్యువాతపడింది. కోజికోడ్‌లోని ఓ రెస్టారెంట్‌లో ఆహారం తిన్నడం ఆమె ప్రాణాలు తీసింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

## ఏపీలో సంక్రాంతి సెలవుల్లో మార్పులు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలలకు సంక్రాంతి సెలవుల్లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తొలుత ఈనెల 11 నుంచి 16వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించింది. సెలవులపై విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాల నుంచి రాష్ట్ర విద్యాశాఖకు పలు వినతులు రావడంతో తాజాగా సెలవుల్లో ప్రభుత్వం మార్పులు చేసింది. ఈ నెల 12 నుంచి 18 వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేశ్ కుమార్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పుడు మారిన షెడ్యూల్ ప్రకారం 19న పాఠశాలలు పునఃప్రారంభమవుతాయి. అయితే, తాజా షెడ్యూల్‌లో ఒక రోజు అదనంగా సెలవు ప్రకటించిన కారణంగా మరో సెలవు రోజున పనిదినంగా మార్చనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# స్మగ్లర్ కిడానే అరెస్టు




**న్యూఢిల్లీ:** వరల్డ్ మోస్ట్ వాంటెడ్ హ్యూమన్ స్మగ్లర్ కిడానే ను ఇంటర్ పోల్ అధికారులు అరెస్టు చేశారు. యూఏఈ అధికారుల సహకారంతో ఇంటర్ పోల్ అధికారులు సుడాన్ కిడానే ను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఈస్ట్ ఆఫ్రికా వలసదారులను కిడ్నాప్ చేయడం.. వారి నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేయడం.. హత్య చేయడం వంటి నేరాల్లో కిడానే ప్రధాన నిందితుడిగా ఉన్నాడు.లియోన్.. ఫ్రాన్స్ వలసదారుల పట్ల క్రూరంగా.. హింసాత్మకంగా వ్యవహరించే వ్యక్తుల స్మగ్లర్ల జాబితాను ఆ దేశాలు ఇంటర్పోల్ తో సమాచారం పంచుకున్నాయి. వీటి ఆధారంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కిడానేను అరెస్టు చేసేందుకు వేగవంతమైన చర్యకు చర్యలు తీసుకుంది.వలసదారుల అక్రమ రవాణా.. మానవ అక్రమ రవాణా.. ఇతర సంబంధిత నేరాలకు సంబంధించి ఇథియోపియా.. నెదర్లాండ్స్ దేశాలు ఇంటర్పోల్ రెడ్ నోటీసులకు కిడానే పై జారీ చేశాయి. తూర్పు ఆఫ్రికా వలసదారుల కిడ్నాప్.. దోపిడీ.. హత్య వెనుక ఉన్న ఒక ప్రధాన నేర సంస్థకు కిడానే నాయకత్వం వహిస్తున్నాడు. ఇతనిపై 2019 నుంచి ఇంటర్ పోల్ వేట మొదలు పెట్టింది.మార్చి 2022లో ఇథియోపియా.. సూడాన్.. నెదర్లాండ్స్.. యూఏఈ.. యూరోపోల్.. ఆఫ్రికన్ యూనియన్ హార్న్ యొక్క ఆఫ్రికన్ యూనియన్ హార్న్కు మద్దతుగా ఇంటర్ పోల్ హ్యూమన్ ట్రాఫికింగ్.. స్మగ్లింగ్ యూనిట్ సమాచారం సేకరిస్తోంది. ఈ నిఘా విభాగం యూరోపోల్ ప్రాంతీయ కార్యాచరణ కేంద్రం నుంచి ఈ దేశాల అధికారులతో టాస్క్ఫోర్స్ సమావేశాన్నినిర్వహించింది.ఈ సమాచారం ఆధారంగా విస్తృతమైన సహకారం కిడానేను పట్టుకునేందుకు ఒక కొత్త బ్యాచ్ ఇంటెలిజెన్స్ను రూపొందించింది. యూఏఈ అధికారులు అతడి నెట్వర్క్.. కుటుంబ సభ్యులపై సమగ్ర విచారణను నిర్వహించడానికి వీలు కల్పించారు. మనీలాండరింగ్ కార్యకలాపాలను గుర్తించడంతో అతడు సూడాన్కు పారిపోయాడు.యూఏఈ సహకారంతో సుడాన్ లో ఇంటర్ పోల్ కిడానేను అరెస్టు చేసింది. అతడి అరెస్టుతో ఐరోపా వైపు ఒక ప్రధాన స్మగ్లింగ్ మార్గానికి గణనీయమైన దెబ్బను పడనుందని యూఏఈ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఫెడరల్ యాంటీ నార్కోటిక్స్ జనరల్ డైరెక్టరేట్ డైరెక్టర్ జనరల్ బ్రిగేడియర్ సయీద్ అబ్దుల్లా అల్ సువైదీ తెలిపారు.వేలాది మంది అమాయకులను దోపిడీ కాకుండా కాపాడగలిగామని ఆయన అన్నారు. కిడానేను అరెస్టులో కీలకంగా వ్యవహరించి తమ పోలీసు అధికారుల వృత్తి నైపుణ్యం మరియు అంకితభావానికి ధన్యవాదాలు తెలిపారు. ఇకపై ప్రపంచంలో మోస్ట్ వాంటెడ్ మానవ అక్రమ రవాణాదారుడు ఉండడని ఆయన పేర్కొన్నారు. ముమ్ముందు ఇంటర్ పోల్ సహకారంతో మరికొందరి అరెస్టులు తప్పవన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఆరిలోవ 12వ వార్డ్ నెహ్రూ నగర్ ప్రాంతంలో జగన్ అనే యువకుడు ప్రమాదవశాత్తు ప్రమాదానికి గురై గడిచిన 6 సంవత్సరాలుగా బాధపడుతున్న యువకుడికి గణేష్ దసరా సేవా సంఘము వారి ఆధ్వర్యంలో 25 కేజీ రైస్ బ్యాగ్, 5 కేజీ రైస్ బ్యాగ్, 3 ఆయిల్ పాకెట్స్, చెనగ పప్పు కేజీ మరియు ఆర్థిక సహాయం కింద 8000 రూపాయలు వార్డ్ కార్పొరేటర్ అక్కరమాని రోహిణీరామన్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ 12 వా ర్డు వైసిపి అధ్యక్షులు కన్నేటి సుబ్బారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి సత్తి మందా రెడ్డి, సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, మోహన్, శ్రీను, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల పరిరక్షణకు అందరి సహకారం అవసరం




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మానవ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వ సంస్థలతో పాటు, స్వచ్ఛంద సంస్థల పాత్ర ఎంతో కీలకమని నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొడ్డపాటి దాసు, హెచ్ఆర్ఎఫ్ జాతీయ న్యాయ సలహాదారు, హైకోర్టు న్యాయవాది, బి అయ్యప్ప అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని శ్రీ భాస్కర విద్యాసంస్థల ప్రాంగణంలో మానవ హక్కులు, స.హా చట్టం, తదితర అంశాలపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రీజియన్ అధ్యక్షుడు ఎం హరీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సదస్సులో, ఆ సంస్థ ఏపీ రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు శ్రీనిలత, భాస్కర విద్యాసంస్థల చైర్మన్ చుక్క భాస్కరరావు, విశాఖ జిల్లా అధ్యక్షుడు నయీమ్, పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షురాలు సిరువూరి లక్ష్మీ వర్మ, పలనాడు జిల్లా అధ్యక్షుడు ఎస్.కె హుస్సేన్, అనకాపల్లి కార్యదర్శి దుర్గాభవాని, విశాఖపట్నం పట్టణ ప్రతినిధి సుగుణ శైలు, పర్యావరణ పరిరక్షణ సమితి ప్రతినిధి దంతేశ్వరి, తదితరులు మాట్లాడారు. జాతి, వర్ణ, కుల, మత, వివక్షల నుండి రక్షించుకునేందుకు ఈ చట్టం తోడ్పడుతుందని వక్తలు ఈ సందర్భంగా వివరించారు. మానవాళి స్వేచ్ఛగా జీవించేందుకు, మానవ హక్కుల పరిరక్షణ చట్టం ఏర్పాటు అయిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయా అంశాలపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన, పలువురికి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరిట జాతీయ సేవారత్న అవార్డులను అందజేశారు. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు బొడ్డుపాటి దాసు, జాతీయ న్యాయ సలహాదారు అయ్యప్ప, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనీలత, సిరిపూరి లక్ష్మీవర్మ, మానాపురం.హరీష్ కుమార్, నయీమ్, దుర్గ భవాని, టి సుజాత, ఎస్.కె హుస్సేన్, భాస్కర విద్యాసంస్థల ద్వారా ఎందరో విద్యార్థినీ, విద్యార్థులను తీర్చిదిద్దిన కరస్పాండెంట్ చుక్క భాస్కరరావు, పర్యావరణవేత్త శ్రీమతి దంతేశ్వరి, తదితరులు అవార్డులను సేకరించిన వారిలో ఉన్నారు.

## ఆడారి తులసీ రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీజేపీ ఎంపీ జీవీఎల్



**ఎలమంచిలి, (విశాఖ సమాచారమ్):** శనివారం బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు గారు ఇటీవల మరణించిన విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసిరావు గారి గృహాన్ని అనకాపల్లి జిల్లా ఎలమంచిలి పట్టణంలో సందర్శించి వారి కుటుంబ సభ్యులకు (కుమార్తెకు, సతీమణికి), ఇతర బంధు మిత్రులకు తన ప్రగాఢ సానుభూతి తెలియ జేసి వారి చిత్రపటానికి పూలమాల సమర్పించి వారికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.

ఉత్తరాంధ్ర పాడి రైతుల సంక్షేమానికి విశేష కృషి చేసి, పాడి రైతుల సహకార సంఘాలను బలోపేతం చేసి పాడి పరిశ్రమ అభివృద్ధికి విశేష కృషి చేసిన వ్యక్తిగా శ్రీ ఆడారి తులసి రావు గారు ఎప్పటికీ ఉత్తరాంధ్రవాసుల మదిలో నిలిచిపోతారని ఈ సందర్భంగా ఎంపీ జీవీఎల్ వ్యాఖ్యానించారు.

తులసీరావు విశాఖ డెయిరీని అద్భుతంగా అభివృద్ధి చేయడమే కాక, రైతు కుటుంబాలన్నింటికి వైద్య సేవలు, వారి పిల్లలకు చదువులు, ఉద్యోగాలు ఇవ్వడం చాలా అభినందనీయమని ఎంపీ జీవీఎల్ కొనియాడారు.

విశాఖ డెయిరీ సాధించిన ప్రగతిని, చేసిన విశేష సేవలను అందరికే తెలియపరిచేలా పుస్తక రూపంలో ఆవిష్కరించాలని, ఆది దేశంలోని సహకార డెయిరీ రంగానికి మార్గదర్శకమవుతుందని కొనియాడారు. ఈ విషయం లో తాను చొరవ తీసుకుంటానని ఎంపీ జీవీఎల్ తెలియపరిచారు.

భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలగజేయాలని వారి కుటుంబ సభ్యులకు మనశ్శాంతిని ప్రసాదించాలని ఎంపీ జీవీఎల్ భగవంతుని ప్రార్థించారు.

## నవిరి కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** నవిరి కాలనీ వాసుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సంగం డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఆ వార్డు ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియా ముఖంగా మాట్లాడుతూ.. పార్వతీపురం మున్సిపాల్టీలోని నవిరి కాలని మొదటి వీధిలో ఉన్న సి.సి రోడ్డును అసంపూర్తిగా వదిలివేసారని, అలాగే సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక నీరునిల్వ ఉండిపోతుందని, ఫలితంగా దోమలు పెరిగి మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ.. వంటి విషజ్వరాలు బారిన పడుతున్నారని అన్నారు. అలాగే కాలని ప్రజలకు సక్రమంగా త్రాగు నీరు అందడం లేదని తెలిపారు. కావున నవిరి కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు గుర్తించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అజ్జరపు. దామోదర్, రెడ్డి. సుభద్ర, సామల.జ్యోతి, కలప. లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## అంధుల వసతిగృహ నిర్మాణ పనులు ప్రారంభించడం జరుగుతుంది



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** సాంబమూర్తి నగర్ లో ఉన్న ప్రభుత్వ అంధుల వసతి గృహానికి సంబంధించి కొత్తగా స్థలం కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా తెలిపారు. శనివారం ఉదయం కాకినాడ పట్టణం ఇందిరా కాలనీలో ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమాన్ని జిల్లా కలెక్టరు కృతికా శుక్లా తనిఖీ చేశారు. వసతి గృహం ప్రస్తుత పరిస్థితి, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వసతి గృహం గదులు తదితరాలను కలెక్టరు పరిశీలించి అంధులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టరు ప్రభుత్వ బధిరుల పాఠశాల, ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న వికలాంగుల శిక్షణ, ఉత్పత్తి కేంద్రాన్ని, సాంబమూర్తి నగర్ రెవిన్యూకాలనీలో ఉన్న ప్రభుత్వ బధిరుల బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టరు కృతిక శుక్లా మాట్లాడుతూ ఈ రోజు కాకినాడ పట్టణంలో డీజెబుల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అంధుల ఆశ్రమం, బధిరుల పాఠశాల, బధిరుల బాలికల వసతి గృహం, వికలాంగుల శిక్షణ ఉత్పత్తి కేంద్రం తదితరాలను తనిఖీ చేసి ఇంకా ఏమేమి సదుపాయాలు కావాలో పరిశీలించి వాటికోసం సిఎస్ఆర్ ఫండింగ్ కింద ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇందిరాకాలనీలో ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమం ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతుందని, ఖాళీ స్థలం తక్కువగా ఉండటంతో పాటు ఇతర సమస్యల వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తమ దృష్టికి వచ్చిందని కలెక్టరు తెలిపారు. ఈ నేపథ్యంలో అంధుల వసతి గృహానికి సంబంధించి కొత్తగా స్థలం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే సీఎస్ఆర్ ఫండింగ్ కింద నిధులు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టరు కృతికా శుక్లా తెలిపారు.

**అన్నమ్మ చెరువు ఆధునీకరణ పనులు వేగవంతానికి చర్యలు**

కాకినాడ పట్టణం 24 డివిజన్ ఘాటి సెంటర్ వద్ద ఉన్న అన్నమ్మ చెరువును(బుద్ధ విహార్ పార్క్) జిల్లా కలెక్టరు కృతికా శుక్లా.. మున్సిపల్ కార్పొరేషన్, స్మార్ట్ సిటీ, డీవీఎంసీ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆధునీకరణ పనుల పురోగతిని కలెక్టరు ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ కాకినాడ పట్టణం ఘాటి సెంటరులో ఉన్న అన్నమ్మ చెరువు ఆధునికరణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అదేవిధంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక శాసనసభ్యులకు 24వ డివిజన్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు త్రాగునీరు సమస్యను పరిష్కరించాలని కోరడంతో ఇక్కడ ఉన్న రెండు వార్డులు ప్రజల తాగునీరు సమస్యలను పరిష్కరించే విధంగా మంచినీటి ట్యాంకును మంజూరు చేయడం జరిగిందన్నారు. రానున్న 12 నెలలలో మంచి నీటి ట్యాంకు నిర్మాణ పనులు పూర్తి చేసుకుని ప్రజలకు తాగునీరు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని కలెక్టరు తెలిపారు. ఇటీవల జరిగిన డీవిఎంసీ కమిటీ (జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్, మోనిటరింగ్ కమిటీ) సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలకు సంబంధించి అన్నమ్మ చెరువుకు దగ్గర్లో మద్యం షాపులు ఉండటంతో మద్యం సేవించేందుకు పార్క్ లోపలకి వస్తున్నారని ఇక్కడ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వాచ్మెన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టరు కృతికా శుక్లా తెలిపారు.

తొలుత ఘాటి సెంటర్లో ఉన్న భారతరత్న బి.ఆర్.అంబేద్కర్, డా.బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు కలెక్టరు కృతికా శుక్లా..డీవిఎంసీ కమిటి సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పర్యటనలో కలెక్టరు వెంట వికలాంగుల సహాయ సంచాలకులు ఎ.కామరాజు, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్.నాగ నరసింహారావు, స్మార్ట్ సిటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యకుమారి, ఎంహెచ్వో డా.కె.పృథ్వీ చరణ్, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డోకుబుర్ర భద్రం మాష్టారు, బండి వీరలింగేశ్వరరావు, కాకినాడ పట్టణ తహసీల్దార్ పీవి.సీతాపతి రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కొటియా గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం



**పార్వతిపురం/సాలూరు, (విశాఖ సమాచారమ్):** సాలూరు మండలం కొటియా గ్రామం - ఎగువ గంజాయి భద్ర గ్రామంలో కుటుంబ వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శుక్ర వారం వైద్య శిబిరం నిర్వహణకు వెళ్లిన అధికారులను ఒడిశా అధికారులు అనుమతి లేదని అడ్డుకున్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ దృష్టికి రాగా కొటియా గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహణకు కోరాపుట్ జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ చర్చించి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు అవాంతరాలు కల్పించరాదని స్పష్టం చేశారు. ఈ మేరకు శని వారం తగిన భద్రత ఏర్పాటు చేసి వైద్య బృందాన్ని పంపించారు. శని వారం వైద్య శిబిరం ప్రశాంతంగా ముగిసింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొటియా ప్రజలకు అందించుటకు అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. శని వారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ విధానంలో తోనాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి అజయ్, 104 వాహనం సిబ్బంది వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఫ్యామిలీ డాక్టర్ విధానములో గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడి కేంద్రాలలో చదువుతున్న పిల్లలు, పాఠశాల విద్యార్థులు, వృద్ధులకు వైద్య సేవలు అందించడం జరిగింది. ఆరోగ్య పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు. ఓపికి మొత్తం 62 మంది హాజరు అయ్యారు. గర్భిణీలు ముగ్గురు, బాలింతలు ముగ్గురు, జ్వరాలతో బాధపడు తున్న వారు నలుగురు, పిల్లలు ఆరు గురు ఉన్నారు. 49 మందికి లాబ్ పరీక్షలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సహకారంతో వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు తెలిపారు.

## సహాయ పునరుత్పత్తి కేంద్రం తనిఖీ

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు అధ్యక్షతన జిల్లా స్థాయి తనిఖీ బృందం శని వారం స్థానిక జయశ్రీ ఆసుపత్రిని తనిఖీ చేసింది. ఇటీవల జయశ్రీ ఆసుపత్రి ఆన్లైన్ లో ఎ ఆర్ టి లెవెల్ 1 ఫెర్టిలిటీ కేంద్రంకి దరఖాస్తు చేయగా తనిఖీ బృందం ఆసుపత్రి పరిసరాలు , యంత్రాలు , ప్రొసీజర్ , సిబ్బంది మొదలగు వాటిని పరిశీలించింది.ఈ బృందంలో పిసిపి ఎన్ డిటి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు , గైనకాలజిస్ట్ డాక్టర్ బి. సాగరిక , రేడియాలజిస్ట్ డాక్టర్ రాజేశ్ ప్రధాన్, డెమో తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ రాజకీయనేత భూమా నాగిరెడ్డి జయంతి (జనవరి 8)

దివంగత నంద్యాల ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి ఫ్యాక్షన్ నేతగా ముద్రపడ్డారు. రాయలసీమలో కీలక నాయకుడు. అదే భూమా తన అనుచరుల కోసం, నియోజకవర్గం కోసం పనులు చేయడంలో ముందుండేవారు. అనుచరులకు ప్రాధాన్యతను ఇచ్చేవారు. భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డి ఫ్యాక్షన్ కుటుంబాల నుంచి వచ్చారు. భూమా కూడా తాను అనుకోని పరిస్థితుల్లో ఫ్యాక్షన్ వార్‌లోకి దిగాల్సి వచ్చిందని పలు సందర్భాల్లో చెపుతుండేవారు . ఎప్పుడు అనుచరులను వంచించలేదు. సొంతవాళ్లలా చూసుకునేవారు .తన వారికి లేదా ఎవరికైనా హామీ ఇస్తే మాట తప్పేవాడు కాదు. ఎవరికైనా భూమా హామీ ఇస్తే దానిని నెరవేర్చే వారని జనం అంటుంటారు . రాజకీయంగానే కాకుండా.. ప్రభుత్వ పనులు, క్లియరెన్సులలో కూడా అయన హామీ ఇస్తే చేయించేవారని అంటుంటారు. నంద్యాల ఆటో నగర్ అభివృద్ధి కూడా ఆయన ఇచ్చిన మాటకు మరో నిదర్శనం. యెర్రగుంట్ల - నంద్యాల రైల్వే లైన్ డిమాండ్‌ను నెరవేర్చేందుకు ఆయన తనవంతు ప్రయత్నాలు చేశారు. కర్నూలు రాజకీయాల్లో భూమా కుటుంబానికి ప్రత్యేక స్థానం ఉంది. ఆళ్లగడ్డ, నంద్యాల నియోజకవర్గాల్లో భూమా నాగిరెడ్డికి పట్టు ఉంది. క్షేత్రస్థాయి నేతలు, కార్యకర్తలతో నేరుగా పరిచయం ఉన్న భూమా.. తన వారి కోసం, తన వర్గం కోసం ఎంతకైనా పోరాడుతారనే పేరు ఉంది. అందరికి అందుబాటులో ఉంటారని అంటారు. రైతు సమస్యల మీద ఆయన స్పందిస్తారని అంటున్నారు. నాటకీయ పరిణామాల నేపథ్యంలో రాజకీయాల్లోకి వచ్చిన భూమా నాగిరెడ్డి.. దొర్నిపాడు మండలం కొత్తపల్లెలో జన్మించారు. భూమా బాలిరెడ్డి-ఈశ్వరమ్మ దంపతులకు ఆయన రెండో సంతానం. ఉన్నత చదువులు చదివించాలనే ఉద్దేశంతో నాగిరెడ్డిని చిన్నప్పటి నుంచి చెన్నైలో ఉంచి చదివించారు. తర్వాత బెంగళూరులో ఎంబీబీఎస్‌లో చేరిన భూమా.. తండ్రి హత్యతో స్వగ్రామానికి వచ్చేశారు. భూమా కుటుంబానికి ఫ్యాక్షన్‌కు దగ్గర సంబంధం ఉండటం, తమను నమ్ముకున్న వర్గాన్ని కాపాడుకోవటం కోసం తన తండ్రి పరంపరను అందుకున్నారు. తండ్రి తమకు ఆస్తులతో పాటు వర్గాన్ని కూడా ఇచ్చారని భూమా చెబుతుంటారని అంటారు. వారసత్వంగా వచ్చిన ఫ్యాక్షన్‌ను నడిపిన ఆయన, తన సోదరుడి అకస్మిక మృతితో రాజకీయాల్లోకి అడుగు పెట్టాల్సి వచ్చింది. సోదరుడి మృతితో జరిగిన ఉప ఎన్నికలో ఆళ్లగడ్డ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నాటి రాష్ట్ర మంత్రి, మేనమామ ఎస్వీ సుబ్బారెడ్డి కుమార్తె శోభా నాగిరెడ్డిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఈ వివాహానికి శోభా నాగిరెడ్డి ఇంట్లో అంగీకరించకున్నా, బయటకు వెళ్లి పెళ్లి చేసుకున్నారు. భూమా నాగిరెడ్డి మొదటి నుంచి రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరించేవారు. 1984లో రుద్రవరం సహకార సంఘ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత 1986-90 వరకు ఆళ్లగడ్డ ఎంపీపీగా పని చేశారు. 1991లో ఆయన సోదరుడు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి మృతి చెందటంతో జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి విజయం సాధించారు. 1996లో ప్రధాని పీవీపై టిడిపి అభ్యర్థిగా ఆయన పేరును ప్రకటించటంతో దేశవ్యాప్తంగా భూమా పేరు



అందరి నోటా నానింది. తర్వాత పీవీ నరసింహారావు నంద్యాల స్థానానికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు వచ్చాయి. అప్పుడు కూడా టిడిపి తరపున బరిలోకి దిగిన భూమా సమీప ప్రత్యర్థి రంగయ్య నాయుడుపై దాదాపు 4,00,000 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1998లో జరిగిన లోకసభ ఎన్నికల్లో భూమా మళ్లీ బరిలోకి దిగారు. గంగుల ప్రతాప్ రెడ్డి. ఈ ఎన్నికలో విజయం సాధించేందుకు భూమా చాలానే కష్టపడ్డారు. హెూరాహెూరీగా సాగిన పోరులో స్వల్ప ఓట్ల మెజార్టీ మాత్రమే సాధించారు. ఈ ఫలితంతో భూమా తన తీరును మార్చుకున్నట్లుగా చెబుతారు. కేడర్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునే అంశంపై ఎక్కువ దృష్టి సారించారు.

1999లో జరిగిన లోకసభ ఎన్నికల్లో బరిలోకి దిగిన భూమా దాదాపు 72వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈయన 1964 జనవరి 8 న జన్మించారు. కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డ శాసనసభ నియోజకవర్గానికి శాసన సభ్యునిగా ఉన్న ఈయన సోదరుడు భూమా శేఖర్ రెడ్డి అకస్మిక మరణం చెందడంతో1992 లో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగిన మధ్యంతర ఎన్నికలలో ఈయన ఈ స్థానానికి ఎంపికయ్యారు. 1992-96,2014-2017 లలో శాసన సభ్యులుగా ఉన్నారు. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. 1996 లో మధ్యంతర ఎన్నికలు జరుగుతున్న నంద్యాల లోకసభ నియోజకవర్గంనకు ప్రధానమంత్రి పి .వి.నరసింహారావు పై పోటీ చేసేందుకు తెలుగుదేశం పార్టీ ఈయనను ఎంపిక చేయడంతో ఈయన వెలుగులోకి వచ్చారు. ఈయన లోక్‌సభ సభ్యునిగా మూడు సార్లు 1996-98,1998-99,1999-2004 లలో ఎన్నికైనారు. 2017 మర్చి 12 న గుండె పోటు తో మరణించారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

# నైపుణ్యతను పెంచుకోవడానికి వక్తృత్వ పోటీలు ఉపయోగపడతాయి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నైపుణ్యతను పెంచుకోవడానికి యువతీ యువకులకు వక్తృత్వ పోటీలు దోహదపడతాయని అటవీ క్షేత్ర విశాఖ రేంజ్ అధికారి బిర్లంగి రామనరేష్ పేర్కొన్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువసంఘటన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఆడిటోరియంలో శనివారం జరిగిన 'నేతాజీ సుభాష్ చంద్రబోస్- ల్కెఫ్ అండ్ లెగసి ఇన్ ద ఏజ్ ఆఫ్ అమృత కాల్' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. వకృత్వ పోటీల్లో పాల్గొనే ఔత్సాహిక యువత విషయాన్ని సమగ్రంగా తెలుసుకోవడం, ఉపన్యాసాన్ని విశ్లేషణాత్మకంగా తయారుచేసుకోవడం, సమయపాలనకు, పొరపాట్లు దొర్లకుండా ఉండటానికి, ముందుగా శిక్షణ పొందాలన్నారు. యుక్త వయస్సు నుంచి వకృత్వ పోటీల్లో పాల్గొనడం వల్ల వేదిక భయం పోతుందన్నారు.

వక్తృత్వం అనగా ఏదైనా విషయము గురించి ఆసక్తికరంగా మాట్లాడటం లేక ఉపన్యాసము చేయడమన్నారు. తోటివారిపై ప్రభావం చూపడంలో, ఇది చాలా ఉపయోగపడుతుందన్నారు. యువతలో వేదిక భయం పోగొట్టటానికి, వక్తృత్వ పోటీలు ఉపయోగపడతాయన్నారు. సాధారణ భావ ప్రసరణ కంటే డిబేట్ పోటీల్లో ఉపన్యాసకులు పదాలను సరిగా పలకడం, బట్టలు వేసుకోవడం, నిలబడడం, సంజ్ఞలు చేయడంపై దృష్టి కేంద్రీకరించాలని బిర్లంగి రామనరేష్ విజ్ఞప్తి చేశారు.

నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి జి. మహేశ్వరరావు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినోత్సవ వేడుకలు ఈ నెల 23న దేశవ్యాప్తంగా జరగనున్న నేపథ్యంలో న్యూ ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ ప్రధాని నరేంద్రమోడీ సమక్షంలో పాల్గొనేందుకు 'నేతాజీ సుభాష్ చంద్రబోస్ ల్కెఫ్ అండ్ లెగసి ఇన్ ద ఏజ్ ఆఫ్ అమృత కాల్' అంశంపై యువతీయువకులకు వకృత్వ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కన్స్యూమర్ ఆర్గన్కెజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ పాల్గొన్నారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డ్కెరక్టర్ షఫీ మహమ్మద్, ఆంధ్రాయూనివర్సిటీ హిందీ విభాగం ప్రొఫెసర్ జె.విజయభారతి, జాతీయ యువజన అవార్డుగ్రహీతలు బి.హరివెంకటరమణ, ఆర్.లీలాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. పోటీలకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని 15 సంవత్సరాల నుండి 29 సంవత్సరాలు వయస్సున్న యువత హాజరయ్యారు. కార్యక్రమానికి ముందు నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి అతిధులు నివాళులర్పించారు.

# ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి జేజేలు పలికిన లబ్ధిదారులు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సామాజిక గౌరవం కల్పించిన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి లబ్ధిదారులు జేజేలు పలికారని ఏ.పి.టిడ్కో చైర్మెన్ జమ్మాన ప్రసన్న కుమార్అన్నారు.నంద్యాల పట్టణంలో ఎస్.ఆర్.బిసి.కాలనీ, వై.ఎస్.ఆర్.నగర్ ఏ.పి.టిడ్కో ద్వారా నిర్మిస్తున్న వై.ఎస్.ఆర్.జగనన్న నగర్ జీ౦3 గృహ సముదాయాల ప్రారంభోత్సవమునకు విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి అంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ శాఖా మాత్యులు ఆదిమూలపు సురేష్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు మైనారిటీ వెల్ఫేర్ శాఖా మాత్యులు అంజద్ భాషా, శాసన సభ్యులు శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి సంభందిత జిల్లా ముఖ్య ప్రజాప్రతినిధులు, టిడ్కో బోర్డ్ డైరెక్టర్స్, టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్.శ్రీధర్ (ఐ.ఏ.ఎస్), చీఫ్ ఇంజనీర్ గోపాలక్రిష్ణా రెడ్డి తో కలిసి టిడ్కో గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.పై ఈ బృహత్తర కార్యక్రమంలో నంద్యాల పట్టణ పురపాలక సంఘం లో నిర్మిస్తున్నటువంటి 10,000 గృహాలలో నేడు 8700 మంది లబ్ధిదారులకు వారికి ఇంటికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు తో పాటుగా ఇంటి తాళాలను కూడా మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ అంజద్ భాషా శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి చేతులు మీదుగా నంద్యాల జిల్లాలో గల పార్లమెంట్ సభ్యులు, బ్రహ్మానంద రెడ్డి పలు ప్రభుత్వ విప్ సభ్యులు,శాసన మండలి సభ్యులు,, పురపాలక సంఘ చైర్పర్సన్ టిడ్కో చైర్మెన్,బోర్డు డైరెక్టర్స్ జిల్లా కలెక్టర్ ఇతర స్థానిక ప్రజా ప్రతినిదులందరీ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమములో భాగముగా లబ్ధిదారులను ఉద్దేశించి మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నాయకత్వములో పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమం అనేది అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినదని తెలియజేస్తూ టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులకు సంబందించి రిజిస్ట్రేషన్ ఫీజు మొత్తము ప్రభుత్వమే భరించే విధముగా నిర్ణయం తీసుకోవడం అనేది పేదల పట్ల ముఖ్యమంత్రి కి ఉన్నటువంటి అభిమానంనకు నిదర్శనమని తెలియజేయడం జరిగింది, మార్చ్ 2023 నాటికి రాష్ట్రం మొత్తంమీద సుమారుగా 2 .62లక్షల గృహాలను లబ్ధిదారులకు అందించే విధంగా కార్యాచరణను రూపొందిస్తున్నామని తెలియజేయడం జరిగింది.ముఖ్య ప్రజా ప్రతినిధులు, టిడ్కో చైర్మెన్ గార్లలందరూ మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేసి భారత దేశములో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధముగా ఒక్క రూపాయి కే హౌసింగ్ పథకము లో పేదలకు మేలు జరిగే విధముగా అనేక సంక్షేమ పథకాలలో విప్లాత్మకమైన మార్పులు తీసుకువచ్చి పేదల గుండెల్లో చెరగని ముద్ర వేశారని అటువంటి మన ముఖ్యమంత్రి గారే రాబోయే మూడు దశాబ్దల పాటు ఉండాలని అవిధముగా ప్రజలందరూ ఆశీర్వదించాలని కార్యక్రమము నకు విచ్చేసినటువంటి లబ్ధిదారులను కోరడం జరిగింది అంతే కాకుండా టిడ్కో గృహాల వద్ద బయో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తూ వన్ మిలియన్ మొక్కలునాటే కార్యక్రమమును పురపాలక శాఖా మంత్రి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడ్కో డైరెక్టర్స్ ,కానురి నాగేశ్వరి మునిసిపల్ కమిషనర్ చింతా రవి చంద్రా రెడ్డి ,టిడ్కో చీఫ్ ఇంజనీర్ గోపాలకృష్ణ రెడ్డి ,టిడ్కో సూపరెంటెండింగ్ ఇంజనీర్ జి.రాజశేఖర్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ బి.చంద్ర శేఖర్ ,డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్ గుప్తా,జిల్లా సి.ఎల్.టి.సి సభ్యులు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఒక్కరికి నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతి ఒక్కరికి నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆశయమని రాష్ట్ర ఆరోగ్య, వైద్య విద్య, కుటుంబ సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి విడదల రజని అన్నారు. గాజువాక శాసన సభ నియోజకవర్గం పరిధిలోని 64వ వార్డు, గంగవరంలో 1 కోటి 5 లక్షల యన్.యుహెచ్.యమ్. నిధులతో నూతనంగా నిర్మించిన డా. వై.ఎస్.ఆర్ పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్య, వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పుల తీసుకువస్తున్నారని తెలిపారు. ఈ ఆసుపత్రిలో చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలందరికీ ఉచిత వైద్యం అందుబాటులో ఉంటుందన్నారు. మందులు కూడా ఉచితంగా అందజేస్తామన్నారు. మెరుగైన వైద్యం ప్రజలకు అందేలా ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ముఖ్యమంత్రి తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ అనే పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలో 42 అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరు చేయడమైందని, వాటిలో 38 నిర్మాణాలు పూర్తి చేసి ప్రారంభించామన్నారు. 4 నిర్మాణ దశలో ఉన్నాయని వాటిని కూడా పూర్తి చేసి త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.

గంగవరం ప్రజల సమస్యలను గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, మాట్లాడుతూ గంగవరం పరిధిలోని గ్రామ ప్రజలు పోర్టు నిర్మాణం కోసం భూములు కోల్పోయి, నేటికి పోర్టు లో కూలీలు గా పనిచేస్తున్నారని వారికి వేతనాలు పెంచేందుకు కృషి చేయాలని మంత్రిని కోరారు. అదే విధంగా పొల్యుషన్ తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డియమ్&హెచ్ఓ డా.జగదేశ్వర రావు, కార్పొరేటర్లు, వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# దళారీల నుంచి రైతులను కాపాడండి



**విజయనగరం:** రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. రైతు నుంచి కొనుగోలు చేసిన దగ్గర నుంచి మిల్లులకు ధాన్యం చేరే వరకు పూర్తి పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. బిల్లుల చెల్లింపు విషయంలో చిన్న సమస్య కూడా ఉత్పన్నం కాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. దళారీల బెడద లేకుండా రైతులకు అన్ని రకాల సేవలు అందించాలని పేర్కొన్నారు. కింది స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి విభాగానికి చెందిన అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రైతులకు ఎలాంటి సమస్యా రాకుండా చూసుకోవాలని చెప్పారు. గురువారం జిల్లాకు వచ్చిన ఆయన జాయింట్ కలెక్టర్ మయూర అశోక్, పౌర సరఫరాల శాఖ అధికారులతో కలెక్టరేట్ మీటింగ్ హాలులో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అనుసరించాల్సిన సులభతర విధానాలపై పలు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రక్రియ సజావుగా సాగేలా సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు.

రైతుల నుంచి సేకరించిన ధాన్యం నుంచి వచ్చిన బియ్యం మొత్తం కేవలం ప్రైవేట్ మిల్లుల వద్దే కాకుండా ఎఫ్.సి.ఐ. గోదాములకు కూడా తరలించాలని అధికారులను ఆదేశించారు. కాలయాపన జరగకుండా వెనువెంటనే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని, ఈ ప్రక్రియలో జరిగే ప్రతి దశపై రైతులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించాలని సూచించారు. బిల్లుల చెల్లింపులు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ క్రమంలో జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన ధాన్యం కొనుగోలు, బిల్లుల చెల్లింపు గురించి, ఇతర ప్రక్రియల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ వివరించారు. కంట్రోల్ రూమ్ సేవల గురించి కూడా తెలియజేశారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, పౌర సరఫరాల శాఖ డి.ఎం. మీనా కుమారి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 1.49 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో 1.49 లక్షల మెట్రిక్ టన్నుల (78 శాతం) దాన్యం సేకరణ పూర్తిచేసినట్లు పౌర సరఫరాల జిల్లా మేనేజరు దేవుల్లనాయక్ తెలిపారు. ధాన్యం సేకరణ లక్ష్యం 1.91 లక్షల మెట్రిక్ టన్నులు కాగా ఇప్పటి వరకు 346 కోట్ల రూపాయలు విలువచేసే లక్షా నలభై తొమ్మిది వేల మెట్రిక్ టన్నులు సేకరణ పూర్తి చేసినట్లు తెలిపారు. 1.91 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యానికి గాను జిల్లాలో 235 రైతుభరోసా కేంద్రాలలో 31,139 రైతులకు చెందిన 1.82 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం షెడ్యూలు చేయడం జరిగిందన్నారు. రైతుల నుండి సేకరించిన 1.49 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి 212 కోట్ల రూపాయలకు మిల్లర్ల వద్ద రశీదులు జనరేట్ కాగా అందులో 76 కోట్లరూపాయలు చెల్లింపులు జరిగాయని, 136 కోట్ల రూపాయలు బ్యాంకుల నుండి చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. లేబరు, గోనెలు సమకూర్చుకొన్న రైతులకు లేబరు చార్జీలుగా ఏడు లక్షల నలభై ఏడు వేలరూపాయలు, గోనెలకు ఎనిమిది లక్షల పదిహేడు వేల రూపాయలు చెల్లింపులు జరిగాయన్నారు. రవాణాకొరకు వాహనాలు సమకూర్చిన ఏజెన్సీలకు ముప్పది లక్షల రూపాయలు చెల్లింపులు చేయగా పది లక్షల రూపాయల బిల్లులు చెల్లింపులకు సిద్దంగా ఉన్నాయని తెలియజేసారు.

నిర్ణీత సమయంలోగా ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తిచేయనున్నట్లు, రైతులకు సకాలంలో చెల్లింపులు చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో 164వ రోజున 53 సచివాలయం పరిధిలో సీతానగరం మండలం, గుచ్చిమి గ్రామములో 2వ రోజున ప్రారంభమైన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రధాన వీధిలో గల ప్రతీ ఒక్క గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను తెలియచేసి, వారికి గల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు సీఎం వైఎస్ జగన్ ని మీరంతా దీవించి వచ్చే ఎన్నికల్లో మళ్లీ సీఎం గా ఆశీర్వదించాలి అని ఎమ్మెల్యే గడప గడపనా ప్రజలను కోరుతూ కార్యక్రమం కొనసాగించడం జరుగుతుంది. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ ఆర్ ఇ జి ఎస్ తో చెరువులు అభివృద్ధి



**సాలూరు, (విశాఖ సమాచారమ్):** మండలం లో కర్రివలస రాయిగుడ్డివలస పణుకువలస పంచాయితీ లకు మూడు చెరువులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎ పి ఒ తెలిపారు. కార్యాలయంలో స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ ఈ నిధులు ద్వారా చెరువు గట్ల పై పిచ్చి మొక్కలను తొలగించి గట్టు ను మెట్ల మాదిరిగా పనులు చేసి మార్చి నెల లో ఉపాధి నిధులు ద్వారా చెరువు పనులు పూడిక తీతలు నిర్వహించి చెరువు లో ఉన్న మట్టి ని గట్టు పై దీర్ఘ చతురస్రాకారంలో మట్టి ని నింపి గట్టు ఎత్తును పెంచి నీరు నిల్వ ఉండే విధంగా తయారుచేస్తామన్నారు. రైతులు సహకరిస్తే చెరువు గట్ల పై మొక్కలను నాటి ఉద్యానవనంగా చేసి ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టిస్తామన్నారు. చెరువు లోతు చేయడం వలన పంట పొలాలకు నీరు అందుతుందన్నారు.మొక్కలు మరియు బెంచీలకు దాతల సహకారం అవసరమని చెప్పారు.

## ఘనంగా అప్పన్న కల్యాణం



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. అర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రా గమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## బొమ్మ కోసం రైల్వేశాఖ పరుగులు



అద్నాన్‌కు బొమ్మను అందిస్తున్న రైల్వే సిబ్బంది

దిల్లీ: కొన్ని విడదీయలేని అనుబంధాలు, వదులుకోలేని వస్తువులు అమూల్యం. వాటి విలువను డబ్బుతో అంచనా వేయలేం. 19 నెలల చిన్నారి అద్నాన్‌కు తన వద్ద ఉన్న బొమ్మ ట్రక్కు అంటే ప్రాణం. ఈ చిన్నారి కుటుంబం జనవరి 3వ తేదీన సికింద్రాబాద్‌లో అగర్తలా ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కింది. రైలు బయలుదేరినప్పటి నుంచీ అద్నాన్ ఆ బొమ్మ ట్రక్కుతో ఆడుకొంటూనే ఉన్నాడు. ఎవరైనా సరదాకు బొమ్మను దాచినా.. పెద్దపెట్టున ఏడ్చేవాడు. అదే కోచ్‌లో ఉన్న ఇండియన్ ఆర్మీ హవల్దార్ విభూతిభూషణ్ పట్నాయక్ ఇదంతా గమనిస్తూ వచ్చారు. పశ్చిమబెంగాల్ శివారులోని కిషన్‌గంజ్ (బిహార్) రాగానే అద్నాన్ కుటుంబం రైలు దిగిపోయింది. రైలు కదిలాక.. ఆ చిన్నారి తన బొమ్మను అక్కడే మరిచి దిగిపోయిన విషయాన్ని హవల్దార్ గుర్తించారు. ఎలాగైనా ఆ బొమ్మను తిరిగి అద్నాన్ వద్దకు చేర్చాలని ఆయన ఆరాటపడ్డారు. అప్పటికే రైలు చాలా దూరం వెళ్లిపోయింది. పిల్లాడి పేరు తప్ప తల్లిదండ్రుల వివరాలేవీ తెలియదు. వెంటనే రైల్వే హెల్ప్‌లైన్ '139 రైల్ మదద్'కు ఆయన ఈ విషయం చేరవేశారు. ఫిర్యాదైతే చేశారు కానీ, ఎమర్జెన్సీ కేసుల కోసం పనిచేసే రైల్వే హెల్ప్‌లైన్ ఓ కుర్రాడి బొమ్మ గురించి శ్రమ తీసుకుంటుందా అనే అనుమానం లోలోపల లేకపోలేదు. అయినా మనసులో ఏదోమూల ఓ చిన్నఆశ.

ఇటు రైల్వే అధికారులు సైతం అసాధారణ రీతిలో స్పందించారు. ఓ బృందాన్ని రంగంలోకి దింపి రిజర్వేషను ఛార్టు ఆధారంగా అద్నాన్ కుటుంబం వివరాలు బయటికి తీశారు. పశ్చిమబెంగాల్‌లోని ఉత్తర్ దినాజ్‌పుర్ జిల్లా ఖాజీ గ్రామంలో ఉంటున్న అద్నాన్ తల్లిదండ్రులు మోహిత్ రజా, నస్రీన్ బేగంల ఇంటికి వెళ్లి చిన్నారికి ఆ బొమ్మను అందజేశారు. 'ఆ బొమ్మంటే మావాడికి చాలా ఇష్టం. బొమ్మ పోగొట్టుకున్నామంటే ఎవరు పట్టించుకుంటారులే అని ఫిర్యాదు కూడా చేయలేదు. హవల్దార్ పట్నాయక్‌కు, రైల్వే శాఖకు ధన్యవాదాలు' అంటూ మోహిత్ రజా భావోద్వేగానికి గురయ్యారు. 'హమ్మయ్యా.. ఆ బొమ్మ మళ్లీ అద్నాన్ వద్దకు చేరింది. దాన్ని అక్కడే వదిలేస్తే నాకు మనశ్శాంతి ఉండేది కాదు' అని హవల్దార్ పట్నాయక్ స్పందించారు.

# బీటలు వారిన ఇళ్లు..

### జోషిమఠ్ వాసుల దీనస్థితి



**దేహ్రాదూన్:** ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ ప్రజలు భయంతోనే జీవిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం సింగ్‌ధార్ వార్డులోని ఓ దేవాలయం కుప్పకూలింది. అలాగే కొన్ని ఇళ్లు కూలిపోయే దశకు చేరుకున్నాయి. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని స్థానిక అధికారులు వెల్లడించారు. శనివారం ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామిఈ జోషిమఠ్‌లో పర్యటించనున్నారు. అలాగే 600 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రజలను తరలించడానికి హెలికాప్టర్లను కూడా సిద్ధంగా ఉంచాలన్నారు. వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచారు.

అసలు అక్కడ భూమి కుంగడానికి గల కారణాలపై అధ్యయనం చేసేందుకు కేంద్రం నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసింది. ఇళ్లు, రోడ్లపై పగుళ్లు రోజురోజుకూ తీవ్రమవుతుండటంతో ప్రజలు భయం గుప్పిట్లోనే జీవిస్తున్నారు. ఈ మార్పుల కారణంగా ఒక హోటల్ భవనం పక్కనున్న భవనంవైపు ఒరిగిపోయింది. దానికింది భాగంలో రోడ్డు మొత్తం బీటలు కనిపిస్తున్నాయి. ఇక ఇళ్లు ఖాళీ చేయాల్సి వచ్చిన వారికి వేరే చోట నివసించేందుకు అద్దె కింద నెలకు రూ.4000 వేలు అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఆరు నెలల పాటు ఈ సహాయం అందించనున్నారు. మరోపక్క ఆ ప్రాంతంలో చార్‌ధామ్ రోడ్డు, హైడల్ పవర్ ప్రాజెక్టుల పనులను నిలిపివేస్తూ ఆదేశాలు వెలువడ్డాయి.

వాతావరణ మార్పులు, నిరంతరం జరుగుతోన్న నిర్మాణరంగ కార్యకలాపాలు ఇందుకు కారణమని స్థానికుల విమర్శలు చేస్తున్నారు. 'హైడల్ పవర్ ప్రాజెక్టు కోసం సొరంగాలు తవ్వడం ఈ పరిస్థితికి కారణం. రోడ్లను వెడల్పు చేసేందుకు మా ప్రాంతానికి దగ్గరగా ఉన్నబండరాళ్లను కూడా నిత్యం పేలుస్తున్నారు. మా ఇళ్లు ఎప్పుడు కూలతాయో తెలియని భయంలో మేం జీవిస్తున్నాం. గజగజ వణికే చలిలో రాత్రుళ్లు బయటే ఉంటున్నాం. ఎన్నో ఏళ్ల క్రితమే ప్రభుత్వాలు వీటిపై చర్యలు తీసుకోవాల్సింది' అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పాన్ కార్డులో ఇంటి పేరు మార్చాలనుకుంటున్నారా?




పాన్ కార్డులో ఇంటి పేరును మార్చాలనుకుంటున్నారా? అయితే సులువుగా ఆన్‌లైన్‌లోనే మార్చుకోవచ్చు.

మనం నిత్యం వినియోగించే కార్డుల జాబితాలో పాన్ కార్డు కూడా వచ్చి చేరింది. విలువైన వస్తువులు కొనాలన్నా, అమ్మాలన్నా, పెద్ద మొత్తంలో లావాదేవీలు జరపాలన్నా పాన్ కార్డు తప్పనిసరిగా ఉండాల్సిందే. సామాన్యుడి నుంచి పెద్ద వ్యాపారి వరకు అందరూ ఈ కార్డును ఉపయోగిస్తుంటారు. కొందరైతే గుర్తింపు కార్డుగా కూడా (ఐడెంటీ ప్రూఫ్‌గా) దీన్ని వాడుతుంటారు. ఈ కార్డులో వ్యక్తికి సంబంధించిన పేరు, ఫోన్ నంబరు, చిరునామా ఉంటాయి. ఇన్ని విధాలుగా ఉపయోగించే పాన్‌కార్డ్‌లో తప్పులున్నా, పేరును మార్చుకోవాలన్నా పెద్ద సమస్యేం కాదు. ఇంటి వద్దనే మనం వీటిని సరిచేసుకోవచ్చు. ముఖ్యంగా పెళ్లయిన తరవాత చాలా మంది మహిళలు పాన్ కార్డులో తమ ఇంటి పేరును మార్చాలనుకుంటారు. అయితే దాని కోసం ఎక్కడకీ వెళ్లే అవసరం లేకుండా తమ ఫోన్ ద్వారానే పేరును మార్చుకోవచ్చు.

**పాన్ కార్డ్‌లో పేరు మార్చుకోండిలా..**

మీ మొబైల్/డెస్క్‌టాప్ బ్రౌజర్‌లో టీఐఎన్ ఎన్ఎస్‌డీఎల్ (www.tin-nsdl.com) అని టైప్ చేస్తే, సంబంధిత వెబ్‌సైట్ ఓపెన్ అవుతుంది.

దాంట్లో సర్వీసెస్ విభాగంలో PAN అనే ఆప్షన్ ఎంచుకోవాలి.

కిందకు స్క్రోల్ చేశాక Change/Correction in PAN Data అనే సెక్షన్‌లో అప్లయ్‌పై క్లిక్ చేయాలి.

అందులో 'Application Type' అనే ఆప్షన్ కనిపిస్తుంది. అందులో 'Changes or Correction in existing PAN data'ని సెలక్ట్ చేయాలి.

పాన్ నంబర్ సహా పేరు, పుట్టిన తేదీ, ఇ-మెయిల్, ఫోన్ నంబర్ తదితర వివరాలు అందులో ఇవ్వాలి.

ఈ వివరాలన్నీ సబ్మిట్ చేశాక మీకో టోకెన్ నంబర్ జారీ చేస్తారు. తర్వాత కింద బటన్‌పై క్లిక్ చేసి తర్వాతి ప్రక్రియకు వెళ్లాలి.

ఇప్పుడు పాన్ కార్డుకు సంబంధించిన కరెక్షన్ పేజీ ఓపెన్ అవుతుంది. అక్కడ పేరు, పుట్టినరోజు, ఫోన్ నంబరు, ఇలా ఇక్కడ అన్నింటినీ మార్చుకొనే వీలుంటుంది.

సబ్మిట్ చేశాక పేమెంట్ ఆప్షన్ వస్తుంది. నచ్చిన విధానంలో పేమెంట్ చేసే వెసులుబాటు ఉంటుంది.

పేమెంట్ అయిన వెంటనే మీరు కార్డును అప్‌డేట్ చేసినట్టుగా ఓ స్లిప్ వస్తుంది. దాన్ని డౌన్‌లోడ్ చేసి పెట్టుకోండి. ఆ స్లిప్‌ను ప్రింటవుట్ తీసుకుని దానిపై రెండు ఫొటోలు అతికించి సంబంధిత పత్రాలను ఎన్ఎస్‌డీఎల్ కార్యాలయానికి పంపించాలి.

**చిరునామా ఇదీ..**

NSDL e-Gov at Income Tax PAN Services Unit
NSDL e-Governance Infrastructure Limited
5th Floor, Mantri Sterling, Plot No. 341
Survey No. 997/8, Model Colony
Near Deep Bungalow Chowk, Pune- 411016

## జిల్లాలో గ్రాడ్యుయేట్ ఓటర్లు 58,060



**విజయనగరం:** ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి, జిల్లాలో గ్రాడ్యుయేట్ ఓటర్లు 58,060 మంది ఉన్నారని, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు చెప్పారు. ఎంఎల్సీ ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకొనేందుకు, పట్టభద్రులకు ఇంకా అవకాశం ఉందని చెప్పారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం శాసన మండలి ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడి, నామినేషన్ల గడువు ముగియడానికి 10 రోజుల ముందు వరకు ఓటర్ల జాబితాలో పేరు చేర్పించుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టభద్రులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఓటు చేర్పించుకోడానికి ఫారమ్-18, అభ్యంతరాలు, మార్పులు, చేర్పులకు ఫారమ్-7, ఫారమ్-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఎంఎల్‌సి ఓటర్ల జాబితాను ఇటీవలే ప్రచురించిన నేపథ్యంలో, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్‌ఓ తన ఛాంబర్‌లో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితా వివరాలను వెల్లడించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గంలో గతంతో పోలిస్తే ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. మొత్తం నియోజకవర్గంలో 2,83,749 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 58,060 మంది మన జిల్లాలోనే ఉన్నారని వివరించారు. ఓటర్ల జాబితాలను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ లో పొందుపరచడం జరిగిందని చెప్పారు. ఈ సమావేశంలో ఎలక్షన్ సూపరింటెండెంట్ పివి మహేష్, వైఎస్ఆర్‌సిపి నాయకులు రొంగలి పోతన్న, రెడ్డి, టిడిపి నాయకులు సిహెచ్ కుటుంబరావు, కాంగ్రెస్ నాయకులు ఎస్.సతీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ హెల్మెట్‌ను రూపొందించిన పదో తరగతి విద్యార్థిని

ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే, వెంటనే ఆ సమాచారాన్ని లొకేషన్‌తో సహా కుటుంబ సభ్యులకు చేరవేసేలా రిధిమా ఠాకుర్ అనే పదో తరగతి విద్యార్థిని స్మార్ట్ హెల్మెట్‌ను రూపొందించింది.

ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే, వెంటనే ఆ సమాచారాన్ని లొకేషన్‌తో సహా కుటుంబ సభ్యులకు చేరవేసేలా రిధిమా ఠాకుర్ అనే పదో తరగతి విద్యార్థిని స్మార్ట్ హెల్మెట్‌ను రూపొందించింది. హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన రిధిమా, తాను రూపొందించిన స్మార్ట్ హెల్మెట్‌ను రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రదర్శనకు ఉంచింది. హెల్మెట్‌ను ధరించడం మర్చిపోయినా, సరిగ్గా ధరించకపోయినా బీప్ శబ్దంతో ఇది అప్రమత్తం చేస్తుంది. ఇందులో కెమెరా, లొకేషన్ ట్రాకర్, సెన్సర్లు, ట్రాన్స్‌మిటర్, రిసీవర్ వ్యవస్థలు, జీఎస్ఎం సిమ్‌ను అమర్చుకునే వెసులుబాటు ఉన్నాయి. ఏదైనా ప్రమాదం జరిగి హెల్మెట్ కిందపడితే లేదా దేన్నైనా ఢీకొంటే, వెంటనే అందులోని ప్రెజర్ ప్లేట్ టెక్నిక్ సాయంతో, ముందే సేవ్ చేసుకున్న ఫోన్ నంబర్లకు కాల్ లేదా మెసేజ్ వెళ్తుంది. ఎవరైనా అనుమానితులు అనుసరిస్తున్నా లేదా ప్రమాదం పొంచి ఉన్నా హెల్మెట్‌లోని ఓ బటన్‌ను ఒత్తడం ద్వారా అత్యవసర నంబర్లకు ఫోన్ చేయొచ్చు.

# కలెక్టరేట్లో గ్రూప్-1 కంట్రోల్ రూం: కలెక్టర్

జిల్లాలో జనవరి 8వ తేదీ, ఆదివారం ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమ్స్ జరగనున్న నేపథ్యంలో కలెక్టరేట్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ డా. కృతికా శుక్లా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సందేహాలేవైనా ఉంటే కంట్రోల్ రూం నంబర్ల (9849903916, 8184838068)కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. పరీక్షను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గండేపల్లి మండలం, సూరంపాలెంలోని ఆదిత్య విద్యా సంస్థల ప్రాంగణంలో ఏడు కేంద్రాల్లో పరీక్ష జరగనున్నట్లు వెల్లడించారు. మొత్తం 4,782 అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

## వరుడి కోసం గంటల కొద్దీ వేచి చూసిన వధువు

రకరకాల కారణాలతో పీటల దాకా వచ్చిన పెళ్లిళ్లకు ఈ మధ్య బ్రేకులు పడుతున్నాయి. అందుకు సంబంధించిన వార్తలూ మీడియాలో వస్తున్నాయి. తాజాగా ఇటువంటి ఘటనే చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులూ, స్నేహితులతో వరుడు డ్యాన్స్ చేస్తూ తన సంతోషాన్ని సెలబ్రేట్ చేసుకుంటుండగా.. వధువు అతడికి షాకిచ్చింది. స్నేహితుడిని పెళ్లి చేసుకుని అందర్నీ ఆశ్చర్యపరిచింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్త నెట్టింట వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే..

ఈ ఘటన మహారాష్ట్రలోని బుల్ధానా జిల్లాలో చోటు చేసుకుంది. మల్కాపూర్ గ్రామానికి చెందిన ఓ యువతికి ఆమె కుటుంబ సభ్యులు.. ఓ యువకుడితో పెళ్లి ఫిక్స్ చేశారు. ఈ క్రమంలోనే వధూవరులు ఇద్దరూ పెళ్లి మండపం వద్దకు చేరుకున్నారు. ముహూర్తం వేళ వధువు మెడలో తాళి కట్టాల్సిన వరుడు.. కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆనందంతో చిందులు వేయడం మొదలు పెట్టాడు. అలా డ్యాన్స్ చేస్తూ వధువును, పెళ్లి విషయాన్నే ఆ వరుడు మర్చిపోయాడు. వరుడి కోసం గంటల కొద్దీ వేచి చూసిన వధువు.. షాకింగ్ నిర్ణయం తీసుకుంది. అతడిని పెళ్లి చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో యువతి తల్లిదండ్రులు.. కీలక నిర్ణయం తీసుకున్నారు. పెళ్లికి వచ్చిన వధువు స్నేహితుడితో.. ఆమె పెళ్లి జరిపించారు.

దీంతో వరుడి కుటుంబ సభ్యులు ఆగ్రహానికి లోనయ్యారు. వధువు తల్లిదండ్రులపై దాడికి ప్రయత్నించారు. దీంతో ఈ ఘటన స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది. ఇదిలా ఉంటే.. ముహూర్తం వేళ వరుడు.. మద్యం మత్తులో ఉన్నట్టు తెలుస్తోంది. ఫూటుగా మద్యం సేవించినందువల్లే పెళ్లి విషయాన్ని కూడా మర్చిపోయి.. డ్యాన్స్ చేస్తూ బిజీ అయిపోయినట్టు స్థానికులు చర్చించుకుంటున్నారు.




# చలికాలంలో స్ట్రోక్స్ రావడానికి ఇది కూడా ఓ కారణమే..



సాధారణంగా చలి ఎక్కువగానే ఉంది. ఈ సమయంలో మధ్యవయస్సులో ఉన్నవారు చల్లని నీటితో స్నానం చేయొచ్చు. దీని వల్ల ఎలాంటి నష్టం ఉండదు. కానీ, వృద్ధులు మాత్రం చన్నీటి కంటే వేడినీటితోనే స్నానం చేయడం మంచిదని గుర్తుపెట్టుకోండి. ఎందుకంటే పెరిగిన చలికి చన్నీటి స్నానం అంటే వారికి మరింత చలి పెరిగి లేని పోని సమస్యలకు దారి తీయొచ్చు.

**చన్నీటి స్నానం ఎవరు చేయాలి..**

ఆరోగ్యంగా ఉన్న యువత చన్నీటి స్నానం చేస్తేనే మంచిదని చెబుతున్నారు నిపుణులు. ఎందుకుంటే ఇది మీ నిద్రమత్తును దూరం చేస్తుంది. అదే విధంగా, అవయవాలకు రక్తప్రసరణ పెంచి, రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. దీని ద్వారా జీవక్రియ మెరుగవుతుంది. ఈ కారణంగా మీరు బరువు తగ్గే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, మరి చన్నీటి స్నానం ఇబ్బంది అనుకుంటే మాత్రం మీరు గోరు వెచ్చని నీటితో చేయొచ్చు.

**చన్నీటి స్నానంతో లాభాలు..**

చన్నీటి స్నానాలు స్నానం చేయడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ పెరుగుతుంది. చన్నీటి స్నానాలు రక్తాన్ని మీ అవయవాలకు చేరేలా చేస్తాయి. దీంతో మీరు వెచ్చగా ఉండడంలో సాయపడతాయి. వేడి నీటితో స్నానం చేసినప్పుడు రక్తం చర్మం ఉపరితలం వైపు కదులుతుంది. చల్లని స్నానం రక్తం సరఫరా బాగా జరుగుతుంది. అవయవాలకు చేరుతుంది. చన్నీటి స్నానాలు ధమనులను బలంగా చేస్తాయి. రక్తపోటు తగ్గించేందుకు సాయపడతాయి. చన్నీటి స్నానం చర్మాన్ని రిలాక్స్ చేసి వాపులు, కండరాల నొప్పులను తగ్గిస్తుంది. వర్కౌట్ తర్వాత కోలుకునేలా చేస్తుంది. కండరాల నొప్పులను దూరం చేస్తుంది. దీనిని కోల్డ్ కంప్రెషన్ అంటారు. చన్నీటి స్నానం చేయడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గిస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలోసాయపడే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ గ్లూటాతియోన్ ఉత్పత్తిని పెంచుతుందని పరిశోధనలు తేలింది.

**ఇమ్యూనిటీ పెరగడం..**

చన్నీటి స్నానం తెల్ల రక్త కణాల శాతం, అధిక జీవక్రియ రేటు పెరగడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచడంలో సాయపడతాయి. చన్నీటి స్నానం చేస్తున్నప్పుడు మీ శరీరం వేడెక్కడానికి ప్రయత్నిస్తుంది. ఈ సమయంలో తెల్ల రక్తకణాలను విడుదల చేస్తుంది. మీ ఇమ్యూనిటీ పెరుగుతుంది. డిప్రెషన్‌ని తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. మంచి ఆలోచనలు కలిగేలా చేస్తుంది. దీంతో చన్నీటి స్నానం తర్వాత చాలా రిలాక్స్ అయిన ఫీల్ అవుతుంది.

చన్నీటి స్నానం మీ స్కిన్, హెయిర్‌కి కూడా చాలా మంచిది. ఇది క్యూటికల్స్, రంధ్రాలను బిగించి, ధూళితో మూసుకుపోకుండా చేస్తుంది.

అయితే ఒక్కటి మాత్రం గుర్తుపెట్టుకోవాలి. చన్నీటి స్నానం చేసే ముందుగా మీరు డాక్టర్‌ని కలిసి మీ హెల్త్‌ని పరీక్షించుకుని మీ కండీషన్‌పై వారిచ్చే సలహాతోనే చన్నీటి స్నానం చేయాలని మరువొద్దు.

**నష్టాలు..** చలికాలంలో చన్నీటి స్నానం చేయడం వల్ల బ్రెయిన్ స్ట్రోక్, గుండెపోటు రావొచ్చు. ఇది ప్రాణాలకే ప్రమాదంగా మారొచ్చు. చన్నీరు శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. మొత్తం పెరిఫెరల్ వాస్కులర్ నిరోధకతను స్పీడ్ చేస్తుంది. ఈ కారణంగా ధమనుల రక్తపోటు పెరుగుతుంది. సడెన్‌గా చన్నీటితో స్నానం చేస్తే గుండె సమస్యలు ఉన్నవారికి అంత మంచిది కాదు.

చన్నీటి స్నానం కారణంగా శరీరం ఒక్కసారిగా షాక్‌కి గురవుతుంది. రక్తనాళాలు తగ్గిపోతాయి. రక్తప్రవాహం నెమ్మదిగా మారుతుంది. మెదడు సహా శరీరం అంతటా రక్తాన్ని పంప్ చేసేందుకు గుండె గట్టిగా పనిచేస్తుంది. వేగంగా కొట్టుకుంటుంది.

**చలికాలంలో స్ట్రోక్స్..** చలికాలంలో బ్రెయిన్ స్ట్రోక్ పెరుగుతాయి. ఎందుకంటే చలి సమయంలో మన రక్తం మందంగా మారుతుంది. రక్తనాళాలు సాధారణంగా ఇరుగ్గా ఉంటాయి. ఇది రక్తపోటును పెంచుతుంది. రక్తనాళాలు చీలిపోయి మెదడులో రక్తస్రావం జరుగుతుంది. దీని కారణంగా స్ట్రోక్ వచ్చి ప్రాణాంతకంగా మారొచ్చు.

వృద్ధులు, షుగర్, బీపి, పెరిఫెరల్ వాస్కులర్ వ్యాధి, బ్రెయిన్ స్ట్రోక్, గుండెజబ్బులు ఉన్నవారంతా చల్లటి నీటితో స్నానం చేయకపోవడమే మంచిది. వీరికి సమస్యలు మరింత తీవ్రంగా మారి ప్రాణాంతకంగా మారొచ్చు.

**తీసుకోవాల్సిన కొన్ని జాగ్రత్తలు..**

1. స్నానం చేసేందుకు గోరువెచ్చని నీరు మంచిది.
2. స్నానం చేసేటప్పుడు ముందుగానే తలపై నీరు పోయొద్దు. ఇది స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. ముందుగా శరీరంపై, తర్వాత తలపై నీటిని పోయాలి.
3. రెగ్యులర్ వర్కౌట్ మీ బాడీని వెచ్చగా, చురుగ్గా ఉంచుతుంది. కాబట్టి రోజూ 30 నిమిషాల వర్కౌట్ మంచిది. రన్నింగ్, జాగింగ్, ఏరోబిక్స్, యోగా, జుంబా, డ్యాన్స్, మెడిటేషన్ చేయడం మంచిది.
4. చలికాలంలో దొరికే సీజనల్ వెజిటేబుల్స్, ఫ్రూట్స్ తీసుకోవడం మంచిది. సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు ఫ్రై, ఫ్యాట్, ప్రాసెస్డ్ ఫుడ్స్ జోలికి వెళ్ళకపోవడం మంచిది. దీనిలో ఎక్కువగా చక్కెర శాతం ఉంటుంది.
5. షుగర్ ఫుడ్ ఐటెమ్స్ తీసుకోవడం వల్ల బాడీలో కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్ లెవల్స్ పెరుగుతాయి.

# ఈ విటమిన్స్ లోపం ఉంటే జుట్టు ఎక్కువగా రాలుతుంది..!



జుట్టు రాలడం చాలామందిని వేధిస్తున్న సమస్య. జుట్టు రాలడానికి.. కాలుష్యం, ఆందోళన, ఒత్తిడి, విశ్రాంతి లేకపోవడం, జన్యుపరమైన కారణాలు, హార్మన్ల అసమతుల్యత, పోషకాహారం లోపం వంటి కారణాలు ఉంటాయి. ముఖ్యంగా చాలా మంది పోషకాహార లోపం కారణంగా జుట్టు రాలడం, చిట్లిపోవడం, పొడిబారడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. జుట్టు ఆరోగ్యంగా ఉండటానికి 13 రకాల పోషకాలు అవసరం. వాటిలో విటమిన్లు, మినరల్స్‌తో పాటు.. బి గ్రూప్ విటమిన్లు చాలా ముఖ్యమైనవి. ఈ బి గ్రూప్ విటమిన్లు.. జుట్టు పెరుగుదలకు ఆరోగ్యానికి తోడ్పడతాయి. బి విటమిన్ ప్రొటీన్ల శోషణను పెంచి, జుట్టు కణాలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది. బయోటిన్ (బి7), ఫోలేట్ (బి9), విటమిన్ బి12 సాధారణంగా జుట్టు ఆరోగ్యానికి ముఖ్యమైన పోషకాలుగా పిలుస్తారు.

**తృణధాన్యాలు..** తృణధాన్యాలు శరీర ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో జుట్టు ఆరోగ్యానికి కూడా అంతే అవసరం. గోధుమ. బార్లీ, జొన్నలు, ఓట్స్, మిల్లెట్ వంటి తృణధాన్యాలలో విటమిన్ బి1, బి2, బి3, బి5 మెండుగా ఉంటాయి. మీ డైట్‌లో తృణధాన్యలు ఎక్కువగా తీసుకుంటే.. జుట్టు ఆరోగ్యాంగా ఉంటుంది.

**అవకాడో..** అవకాడోలో రిబోఫ్లేవిన్, విటమిన్ బి12, నియాసిన్, విటమిన్ బి3 పుష్కలంగా ఉంటాయి. ఇది జుట్టు పొడవుగా, బలంగా పెరగడానికి సహాయపడుతుంది. అవోకాడోను సలాడ్లలో వేసుకోవచ్చు. స్మూతీగా తీసుకోవచ్చు. దీన్ని ఎక్స్‌టర్నల్ హెయిర్ కేర్ కోసం కూడా ఉపయోగించవచ్చు.

**నట్స్..** నట్స్‌లో విటమిన్ బి1 థయామిన్ ఉంటుంది. ఇది నాడీ వ్యవస్థ కార్యాచరణను ప్రేరేపిస్తుంది. ఆహారం నుంచి పోషకాలను శక్తిగా మారుస్తుంది. ఇది జుట్టు కణాలను పునరుద్ధరించడానికి సహాయపడుతుంది. మీ డైట్‌లో బాదం, జీడిపప్పు, వాల్‌నట్‌లు, పిస్తాలు, అవిసె గింజలు, గుమ్మడి గింజలను తీసుకుంటే జుట్టు హెల్తీగా పెరుగుతుంది.

**చేపలు..** చేపలలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. వీటిలో విటమిన్ బి3, విటమిన్ బి6, విటమిన్ బి12 ఉంటాయి. ఇవన్నీ జుట్టు ఆరోగ్యానికి చాలా అవసరం. వారానికి రెండు సార్లు చేపలను ఆహారంలో చేర్చుకుంటే మంచిది.

**గుడ్లు..** జుట్టు హెల్తీగా ఉండాలంటే.. రోజుకొక గుడ్డు తింటే మంచిది. ఇందులో విటమిన్ బి5 పుష్కలంగా ఉంటుంది. జుట్టు కణాలకు శక్తిని అందించడంలో సహాయపడుతుంది. గుడ్డులో ఉండే విటమిన్ బి12 శరీరం ఎర్రరక్త కణాలను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఇది జుట్టు మూలాలకు ఆక్సిజన్‌ను అందిస్తుంది. గుడ్లును ఉడకబెట్టైనా, ఆమ్లెట్ వేసుకుని అయినా తీసుకోవచ్చు.

**ఆకు కూరలు..** పాలకూర, కొత్తిమీర, మెంతి కూర వంటి ముదురు ఆకుపచ్చ ఆకు కూరల్లో ఫోలేట్ పుష్కలంగా ఉంటుంది. జుట్టు కుదుళ్లను స్ట్రాంగ్ చేయండానికి ఈ పోషకం సహాయపడుతుంది. రోజుకు ఒక కప్పు ఆకుకూరలు మీ డైట్‌లో చేర్చుకుంటే మంచిది.

**పాల ఉత్పత్తులు..** పాల ఉత్పత్తులలో కాల్షియం, ప్రొటీన్ పుష్కలంగా ఉంటాయి. పాలు, పెరుగు, చీజ్ వంటి డైరీ ఉత్పత్తులలో.. బయోటిన్ (బి7) సమృద్ధిగా లభిస్తుందు. బయోటిన్ జుట్టు ఆరోగ్యానికి చాలా అవసరం. మీ డైట్‌లో డైరీ ప్రొడక్ట్స్‌ను తరచుగా తీసుకుంటే.. జుట్టు ఆరోగ్యాంగా పెరుగుతుంది. హెయిర్ ఫాల్ సమస్య దూరం అవుతుంది.


**ఫోలేట్ (బి9)..** ఈ విటమిన్ లోపం కారణంగా జుట్టు తెల్లబడుతుంది. జుట్టును ఆరోగ్యంగా ఉంచేందుకు ఫోలిక్ యాసిడ్ చాలా అవసరమని నిపుణులు చెబుతున్నారు. తక్కువ వయస్సులోనే జుట్టు తెల్లబడితే శరీరంలో విటమిన్ బి9 లోపం ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

**విటమిన్ బి7..** బయోటిన్ (బి7) ఇది కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, ఫ్యాటీ యాసిడ్స్‌ను విచ్చిన్నం చేయడానికి సహాయపడుతుంది. బయోటిన్ లోపం కారణంగా జుట్టు రాలే సమస్య అధికమవుతుంది.

విటమిన్ బి గ్రూప్ నీటిలో కరిగే. వీటిని మన శరీరం స్టోర్ చేసుకోలేదు. మన డైట్‌లో విటమిన్ బి రిచ్ ఆహారపదార్థాలు తీసుకుంటే.. జుట్టు హెల్తీగా ఉంటాయి.

**విటమిన్ బి12..** విటమిన్ బి12 ఎర్ర రక్త కణాలను తయారు చేస్తుంది. ఇది జుట్టు కుదుళ్లకు ఎర్ర రక్తకణాలును తీసుకువెళ్తుంది. ఈ ఎర్ర రక్త కణాలు హెయిర్ ఫోలికల్స్‌కు చేరితే.. కొత్త వెంట్రుకలు ఏర్పడతాయి. పాత జుట్టుకు కూడా పోషణ లభిస్తుంది. మన శరీరంలో విటమిన్ బి12 ఎక్కువ అయితే.. జుట్టు రాలే సమస్య అధికమవుతుంది. బ్రిటీష్ జర్నల్ ఆఫ్ నర్సింగ్‌లో ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం.. విటమిన్ బి12 లోపం ఉన్న 1000 మంది భాదితుల్లో 30 శాతం మంది జుట్టు రాలే సమస్యతో బాధపడుతున్నారు.

# చలికాలంలో మీ చర్మానికి ఇలాంటివన్నీ ఉపయోగించకండి



ప్రతి సీజన్‌లో చర్మ సమస్యలు సర్వసాధారణం. వేసవి, వర్షాకాలం, చలికాలం ఇలా ప్రతి సీజన్‌లోనూ ఆ సీజన్‌ను బట్టి చర్మ సమస్యలు వస్తాయి. కఠినమైన శీతాకాల వాతావరణం మీ చర్మం పొడిగా మరియు చికాకు కలిగిస్తుంది. మీకు సహజంగా పొడి చర్మం లేకపోయినా, చలి మరియు పొడి చలికాలం మీ చర్మంలోని తేమను తొలగిస్తుంది.

వాతావరణంలో మార్పుతో మీ చర్మాన్ని మార్చుకోవడం సరైన దిశలో ఒక అడుగు. కానీ దాని గురించి మనం ఏమి చేయాలో సాధారణంగా చూస్తాము. ఏం చేయకూడదనే దానిపై దృష్టి పెట్టడం లేదు. మీకు ఏ చర్మ సంరక్షణ ఉత్పత్తులు ఉత్తమమని మీరు అనుకుంటున్నారో మీకు తెలుసా, అయితే శీతాకాలంలో మీ చర్మానికి ఎలాంటి సమస్యలు వస్తాయి? . చింతించకండి.

ఆల్కహాల్ ఆధారిత ఉత్పత్తులు ఆల్కహాల్ మీ చర్మాన్ని పొడిబారుతుంది. శీతాకాలపు కఠినమైన వాతావరణం మీ చర్మాన్ని తగినంత పొడిగా చేస్తుంది. మీ చర్మ సంరక్షణ ఉత్పత్తులలో, ముఖ్యంగా టోనర్లలో ఆల్కహాల్ ఎంత ఉందో మీరు ఆశ్చర్యపోతారు. వాస్తవానికి అవి మురికిని తొలగిస్తాయి మరియు మీ చర్మం యొక్క pHని సమతుల్యం చేస్తాయి. కానీ శీతాకాలంలో, ఆల్కహాల్ ఆధారిత ఉత్పత్తులు మీ చర్మానికి మంచివి కావు. ఆ ఉత్పత్తులను నివారించండి. బదులుగా సేంద్రీయ పదార్థాలను ఉపయోగించవచ్చు.

సబ్బులు బదులు ఫేస్ వాష్ వాడటం పనికిమాలిన పని అని ఎవరైనా అనుకుంటారు, జాగ్రత్త. ఎందుకంటే సబ్బులు మీ చర్మానికి మంచివి కావు. సబ్బులు అధిక pH కలిగి ఉంటాయి. ఇది మీ చర్మం కంటే ఎక్కువ. కఠినమైన సబ్బులను ఉపయోగించడం వల్ల మీ చర్మం యొక్క pH సమతుల్యత దెబ్బ తింటుంది మరియు మీ చర్మం తేమను తీసివేయ వచ్చు. బదులుగా మీరు మీ ముఖాన్ని కడగడానికి తేలికపాటి ఫేస్ వాష్‌ను ఉపయోగించవచ్చు.

చాలా ముతక స్క్రబ్స్ చర్మ సంరక్షణ ప్రక్రియలో ఎక్స్‌ఫోలియేషన్ ఒక ముఖ్యమైన భాగం. ఇది చర్మం నుండి మురికి, మలినాలను వదిలించుకోవడానికి మరియు లోతుగా శుభ్రపరచడానికి సహాయపడుతుంది. ఎక్స్‌ఫోలియేట్ చేయడం పూర్తి టాన్‌గా ఉండనవసరం లేదు, మీరు అతిగా ఎక్స్‌ఫోలియేట్ చేయకూడదు. వారానికి ఒకసారి మీ చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయండి మరియు దీన్ని చేయడానికి చిన్న రేణువులతో సున్నితమైన స్క్రబ్‌ని ఉపయోగించండి. చాలా కఠినమైన స్క్రబ్ మీ చర్మాన్ని దెబ్బతీస్తుంది.

పౌడర్ మేకప్ ప్రపంచంలో మేకప్ క్రీమ్, పౌడర్ మరియు జెల్ వంటి చర్మాన్ని అందంగా మార్చే ఉత్పత్తుల యొక్క విభిన్న సూత్రీకరణలు ఉన్నాయి. వీటిలో పౌడర్‌ను ఉపయోగించడం చాలా సులభం, కాబట్టి మనము వాటిని తరచుగా ఉపయోగిస్తాము. అయితే చలికాలంలో పొడి ఉత్పత్తులను ఎక్కువగా ఉపయోగించకూడదు. పౌడర్ ఉత్పత్తులు చర్మంలోని ఆయిల్ స్రావాన్ని అదుపులో ఉంచుతాయి. తరచుగా అదనపు నూనెను గ్రహిస్తుంది. పొడి చలికాలంతో కలిపి, ఇది మీ చర్మాన్ని పొడిగా చేస్తుంది. అందువల్ల, పౌడర్ ఉత్పత్తులను నివారించడం మరియు క్రీమ్ ఉత్పత్తులను ఎంచుకోవడం మంచిది.

క్లే ఫేస్ మాస్క్ ఒక క్లే ఫేస్ మాస్క్ చర్మం నుండి అదనపు నూనె మరియు మురికిని గ్రహించి దానిని లోతుగా శుభ్రపరుస్తుంది. అందువల్ల, ఇది జిడ్డుగల చర్మానికి అనుకూలంగా ఉంటుంది. కానీ, చలికాలంలో క్లే ఫేస్ మాస్క్‌ని ఉపయోగించడం వల్ల మీ చర్మం పొడిబారుతుంది మరియు డీహైడ్రేట్ అవుతుంది. కాబట్టి, చలికాలంలో క్లే ఫేస్ మాస్క్‌కి బదులుగా ఫ్రూట్ ఫేస్ మాస్క్‌ని ఎంచుకుని, మీ చర్మాన్ని రక్షించుకోండి.

సుగంధ ఉత్పత్తులు మీరు మరింత సుగంధ ఉత్పత్తులను ఇష్టపడవచ్చు. కానీ, ఇది మీ చర్మానికి మంచిది కాదు. సువాసనలు మీ చర్మాన్ని పొడిగా మార్చగలవు. చలికాలం మీ చర్మాన్ని చాలా పొడిగా చేస్తుంది. కాబట్టి, వేసవిలో మీ చర్మానికి చక్కగా ఉండే సువాసన ఉత్పత్తులు ఇప్పుడు మీ చర్మాన్ని చికాకు పెడతాయి. కాబట్టి, మీరు సువాసన లేని ఉత్పత్తులకు వెళ్లడం మంచిది.

# మధుమేహానికి మందు.. బరువు తగ్గించే ఖరీదైన కాయగూర



మాములు కాకర కాయ ఆరోగ్య ప్రయోజనాలు అందరికీ తెలుసు. అయితే, కాకరలో అకాకర కాయ.. దీనినే బోడ కాకరకాయ అని కూడా అంటారు. ఈ కూరగాయలో ఆరోగ్యానికి మేలు చేసే ఔషధలు కొకొల్లలుగా ఉన్నాయి. ఆరోగ్యానికి మేలు చేసే ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఈ ఓవల్ వెజిటేబుల్ అటవీ ప్రాంతాలలో సహజంగా దొరుకుతుంది. బీడు బూముల్లో , పర్వత ప్రాంతాల్లో, తొలకరి వర్షాలు కురిసినప్పుడు జూన్-జులై మాసాల్లో మొలకెత్తి ఆగస్టు నుంచి అక్టోబర్ వరకు పండుతుంది. మార్కెట్లో ఈ బోడ కాకరకాయకు మంచి గిరాకి ఉంటుంది. ఈ కాయలు బయట చర్మంపై మృదువైన ముళ్లను కలిగి ఉంటుంది. ఇది యాంటీ-లిపిడ్ పెరాక్సిడేటివ్ లక్షణాలతో నిండి ఉంది. అందుకే ఇది కొవ్వుల ఆక్సీకరణను నిరోధిస్తుంది. కొవ్వు కాలేయ వ్యాధి ప్రమాదాన్ని కూడా ఈ కూరగాయ తగ్గిస్తుంది. అందుకే దీనిని ఆహారంలో చేర్చుకోవాలి అంటున్నారు వైద్యులు.

అకాకర కాయలోని హైపొగ్లైసీమిక్ లక్షణాలు ఇన్సులిన్ సెన్సిటివిటీ, ఇన్సులిన్ స్రావం రెండింటినీ మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇది డయాబెటిస్‌ను నిర్వహించడంలో సహాయపడుతుంది. ఇందులోని అధిక నీరు, ఫైబర్ కంటెంట్ రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా ఇది డయాబెటిక్ రోగులకు పరిపూర్ణంగా ఉంటుంది. ఇది మీ రక్తపోటును కూడా కంట్రోల్ చేస్తుంది. హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని కూడా నివారిస్తుంది. ఆరోగ్యవంతమైన చర్మానికి అవసరమైన బీటా కెరోటిన్, లుటీన్, క్సాంథైన్‌లు మొదలైన యాంటీ ఏజింగ్ ఫ్లేవనాయిడ్‌లు ఎక్కువగా ఉంటాయి. బోడ కాకరకాయ మీ చర్మ ఆకృతిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దానిని ఆరోగ్యంగా, దృఢంగా చేస్తుంది. ఫైబర్, యాంటీఆక్సిడెంట్లతో నిండిన అకాకరకాయ మీ జీర్ణక్రియ పనితీరును పెంచుతుంది. కడుపు నొప్పి వంటి జీర్ణశయాంతర వ్యాధులను నివారిస్తుంది. మీ పొట్టను మంచి ఆకృతిలో ఉంచుతుంది. ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని తగ్గి స్తుంది. ఇది ప్రేగు కదలికలను సున్నితంగా చేసి.. మలబద్ధకం, కాలేయ వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. పైల్స్, గ్యాస్ట్రిక్ అల్సర్ వంటి కడుపు రుగ్మతలను కూడా నివారిస్తుంది.

బోడ కాకర కాయలో కేలరీలు తక్కువగా ఉంటాయి కాబట్టి.. ఇది బరువు తగ్గడాన్ని ప్రోత్సహించడానికి, రోజంతా ఆరోగ్యంగా, చురుకుగా ఉండటానికి సహాయపడతాయి. ఇందులోని ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. ఇందులో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది. ఇది మీ కళ్లకు చాలా మంచిది. ఆరోగ్యకరమైన దృష్టిని ప్రోత్సహించడంలో సహాయపడు తుంది. ఇందులో ఉండే ల్యూటిన్ వంటి ముఖ్యమైన కెరోటినాయిడ్లు అనేక కంటి వ్యాధులను నివారించడంలో సహాయ పడుతుంది. కంటి కండరాలను బలంగా చేస్తుంది. మీ కంటి ఆరోగ్యాన్ని మెరు గుపరచడానికి, మీ కంటి చూపును మెరు గుపరచడానికి దోహదపడుతుంది. ఇది కంటిశుక్లం, వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత, వక్రీభవన లోపాలను నివారించ డానికి కూడా సహాయపడుతుంది.

# ఇంత చిన్న జీడిపప్పుతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో.. తెలిస్తే మతి పోవాల్సిందే



మన ఆరోగ్యాన్ని కాపాడడంలో డ్రై ఫ్రూట్స్, పండ్లు, కూరగాయలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. వీటిని నిత్యం మన ఆహారంలో చేర్చుకోవడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. అందుకోసం అవసరమైతే మన జీవన విధానాలను, ఆహారపు అలవాట్లను మార్చుకోవడం కూడా తప్పనిసరి. కాలంతో సంబంధం లేకుండా డ్రైఫ్రూట్స్ మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇక డ్రైఫ్రూట్స్‌లో జీడిపప్పు కూడా ఎంతో ముఖ్యమైనది. జీడిపప్పులో లభించే పోషకాలు ప్రోటీన్, ఫైబర్, కార్బోహైడ్రేట్లు, రాగి, మాంగనీస్, ఫాస్పరస్, మెగ్నీషియం, జింక్, థయామిన్, విటమిన్ బి6, విటమిన్ కె, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి వాటిని పోషకాల నిధి అని పిలుస్తారు. జీడిపప్పు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉండడమే కాక కాళ్ల నొప్పులు దూరమవుతాయి.

అయితే జీడిపప్పును తినేటప్పుడు జాగ్రత్తలు తీసుకోకపోతే కష్టమే. జీడిపప్పును సరైన మోతాదులో తింటే బరువు పెరిగే అవకాశం ఉండదు. కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉండే జీడిపప్పు మనకు మేలు చేస్తుంది. జీడిపప్పులో కొవ్వును తగ్గించడానికి సహాయపడే పోషకాలు పుష్కలంగా ఉండటంతో గుండెకు మేలు కలుగుతుంది. జీడిపప్పును తక్కువ మొత్తంలోనే తీసుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బందులు రావు. జీడిపప్పులో ప్రొటీన్లు ఎక్కువగా ఉన్నాయి.

జీడిపప్పులను కూరల్లోనే కాకుండా వివిధ వంటల్లో కూడా చేర్చుకోవడం ఉత్తమం. జీడిపప్పులో ఒమేగా 3 అల్ఫా లినోలెనిక్ ఆమ్లం ఉండటం వల్ల దీనిలో ఆరోగ్యకరమైన కొవ్వు అధికంగా ఉంటుంది. జీడిపప్పులో విటమిన్లు, ఖనిజాలు ఉండటంతో జీవక్రియ మెరుగుపడుతుంది. జీడిపప్పులో ఉండే బెల్లీ ఫ్యాట్ ను కరిగించడానికి సహాయపడతాయి. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇవి మేలు కలిగిస్తాయి. ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉండేందుకు దోహదం చేస్తాయి. జీడిపప్పులో అధిక సాంద్రత కలిగించే లుటిన్, యాంటీ ఆక్సిడెంట్లు కళ్లకు రక్షణ కలిగిస్తాయి. జియాక్సంతిన్ యాంటీ ఆక్సిడెంట్లు మేలు చేస్తాయి.

అతినీలలోహిత కిరణాల ఫిల్టర్ గా ఇవి పనిచేస్తాయి. జీడిపప్పు తినడం వల్ల శరీరంలో కొవ్వు స్థాయిలు పెరుగుతాయి. ఇందులో ఉండే స్టైరిక్ ఆమ్లం వల్ల మన రక్తంలో కొవ్వు స్థాయిలను అదుపు చేస్తుంది. శరీరంలో కొవ్వు పేరుకుపోతే గుండె జబ్బులు వస్తాయి. జీడిపప్పు గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తుంది. ఇందులో మెగ్నిషియం ఉండటం వల్ల గుండెకు సంబంధించిన రోగాలు రాకుండా చేస్తుంది. జీడిపప్పులు మధుమేహులకు లాభం కలిగిస్తుంది. దీనిలో కార్బోహైడ్రేడ్లు తక్కువగా ఉంటాయి. జీడిపప్పులను తగిన మోతాదులో తినడం వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుంది.

## పసుపు ఉడకబెట్టే బాయిలర్ గిరిజన రైతులకు పంపిణీ. బలపం సర్పంచ్ రమేష్ నాయుడు



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** గిరిజన రైతులు పండించే పసుపు ఉడకబెట్టేందుకు ఉపయోగించే బాయిలర్ గిరిజన రైతులకు సర్పంచ్ కొర్రా రమేష్ నాయుడు సచివాలయం కార్యదర్శి లోచలి చిన్నం నాయుడు, వసుపరి సౌందర్య లతో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన రైతులు పసుపు ఉడకబెట్టేందుకు తీవ్ర ఇబ్బందులు పడేవారని, ఈ యంత్రం ద్వారా పసుపును ఉడకబెట్టుకునేందుకు సులభతరంగా ఉంటుందని వారు తెలిపారు. గిరిజన రైతులు పసుపు ఉడకబెట్టే యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి పాలనలో అప్పుల ప్రదేశ్‌గా రాష్ట్రం : మాజీ ఎమ్మెల్యే పీలా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల ప్రదేశ్ గా మార్చడనీ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ విమర్శించారు . తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే జగన్ రెడ్డి రద్దు చేసిన 120సంక్షేమ పథకాలను తిరిగి ప్రారంభిస్తామని అన్నారు. గంజాయి, డ్రగ్స్ కేసులలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో ఉంచిన ఘనత వైకాపాదే అని అన్నారు. కశింకోటమేజర్ పంచాయితీలో నాల్గవ రోజు జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైకాపా నిరంకుశ పాలనను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందనీ ఆరోపించారు. మంత్రిగా గుడివాడ అమర్నాథ్ నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పలేక పోతున్నారు అని అన్నారు. కశింకోట లో ఇంటింటికీ కుళాయిలు వేసిన ఘనత టీడీపిదే అని అన్నారు. వైకాపా ధి నవ రత్నాలు కాదని నవ మోసాలనీ అన్నారు.కాపుల అభివృద్ధి టీడీపితోనే సాధ్యం అని అన్నారు. వైకాపా ప్రభుత్వం కాపుల అభివృద్ధి కీ చేసింది ఏమిటో చెప్పాలనీ సవాల్ విసిరారు. ప్రభుత్వ వైఫల్యంవల్లే విస్సాన్నపేట భూములపై విచారణ జరగడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాయల మురళి, జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణ మూర్తి, వేగి గోపీకృష్ణ, ప్రధాకార్యదర్శి పెంటకోట రాము, సిద్ధిరెడ్డి శ్రీనివాస రావు, కాండ్రేగుల సతీశ్, కందల జగన్నాథం, ఆడారి నరసింగ్ రావు, వేగి వెంకటరావు, సిద్ధి రెడ్డి సూర్య నారాయణా, కొంటెం ఈశ్వరమ్మ, కలగా సోమేశవర రావు, రమణా రావు, కలగా చిన్నా, కలగా శివానంద, శంకర్, రమణ, విజ్జు దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## యాష్ లారీ ప్రమాదంలో ఒకరికి గాయాలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం కలపాక పంచాయితీ పరిధి గొల్లలపాలెంలో ఎన్టీపిసి సింహాద్రి నుంచి యాస్ తరలిస్తున్న లారీ ప్రమాదానికి గురైంది ఈ ప్రమాదంలో గొల్లలపాలెం గ్రామానికి చెందిన బొంతాడ నగేష్ అనే యువకుడు కి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద విషయం తెలిసిన వెంటనే పెద్ద ఎత్తున గ్రామస్తులు అక్కడికి చేరుకొని రాస్తారోకో నిర్వహించారు. ఎన్టిపిసి యాజమాన్యం, యాష్ కాంట్రాక్టర్లు, స్థానిక నాయకులు గానీ ఎవరు అక్కడకు చేరుకోకపోవడం గమనార్థం. ప్రమాదానికి అతివేగమే కారణంగా చెబుతున్నారు. ప్రధానంగా ఈ రోడ్ల యాష్ లారీలు అధికంగా తిరుగుతూ ఉంటాయి. ఈ లారీలన్నీ ఓవర్ లోడ్ తో తిరగటం వల్ల బ్రేక్ ఫెయిల్ అవ్వటం తో పదుల సంఖ్యలో ఆక్సిడెంట్లు అవుతున్నాయి అదే కాకుండా పరిసర గ్రామ ప్రజలకు ఈ యాష్ వల్ల అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు పంటలు పాడవుతున్నాయని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రధానంగా ఎన్టిపిసి నుంచి వచ్చే లారీలు సమయం పాటించాలని ఉదయం 6 నుంచి 9, సాయంకాలం 5 నుంచి 7 వరకు లారీలు నిలిపివేయాలని. రోడ్డు మరమ్మత్తులు చేయించాలని. హెచ్.ఎస్.పి.సి.ఎల్ మాదిరిగా సెక్యూరిటీ నియమించాలని,లారీల వేగాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మరొక మార్గం గుండా ఈ యాష్ తరలించాలని అన్నారు. విషయం తెలుసుకున్న యాష్ కాంట్రాక్టు బట్టు పైడి రెడ్డి అక్కడకు చేరుకొని స్థానికులతో మాట్లాడారు సమస్యలను ఎన్టిపిసి దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం జరిగేలా చూస్తాను అని లిఖితపూర్వకంగా హామీ ఇవ్వడం తో స్థానికులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో కలపాక సప్ప సన్యాసిరావు. బొట్ట నూకరాజు. భొట్ట శ్రీను. నంబలా రమేష్. మల్లి రమణ. మొల్లి అప్పలరాజు. బొంతాడ నరేష్. సప్ప అచ్చారావు. బంధం రమణ తదితరులు పాల్గొన్నారు.

## చైన్ మెన్ మృతిపట్ల కలెక్టరేట్ లో సంతాపం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏడి సర్వే, ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయంలో చైన్ మెన్ గా పని చేస్తున్న కూడా జాన్ (25సం.లు) శుక్రవారం హఠాత్తుగా మరణించడంపై కలెక్టర్ కార్యాలయం, ఇతర జిల్లా కార్యాలయాల నాలుగవ తరగతి సిబ్బంది సంతాప సభ నిర్వహించారు. అందరితో కలుపుగోలుగా ఉండే జాన్ చిన్న వయసులోనే ప్లేట్లెట్స్ లోపంతో మృతి చెందడం తమను కలిచివేసిందన్నారు. ఈ సభలో వివిధ శాఖల నాలుగవ తరగతి సిబ్బంది టి.వెంకటరమణ, బి.సాయి, ఆర్.సూర్యనారాయణ, బీ.సీ. రమేష్, సతీష్, ప్రసాద్, రమణమ్మ, వరలక్ష్మి, ఎస్.శ్రీనివాసరావు, ఎల్లాజీ, శర్మ తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.

## మానవ హక్కుల పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** మానవ హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎంపీపీ కోరారు అనూష దేవి అన్నారు. మండలంలోని పెదబరడ పంచాయతీ లోతుగెడ్డ జంక్షన్ గ్రామంలో మానవ హక్కుల అసోసియేషన్ అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు మినుముల రాంబాబు ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఎంపీటీసీ సభ్యుడు పాట్టిక లోవరాజు తో కలిసి ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ హక్కులతో ప్రజలకు ఎంతో ఉపయోగ ఉన్నప్పటికీ వాటి గురించి తెలియక పోవడం వలన ప్రజలు చాలా నష్టపోతున్నారని ఇటువంటి అసోసియేషన్ ఏర్పాటు చేయడం వలన ఈ ప్రాంత ప్రజలంతా మానవ హక్కుల గురించి అవగాహన పెంచుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా అల్లూరి జిల్లాలో, అందులోనూ చింతపల్లి మండలం లోతుగెడ్డ జంక్షన్ లో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం తనకెంతో గర్వకారణంగా ఉందని ప్రజలంతా ఈ అసోసియేషన్ ద్వారా మానవ హక్కులను క్షుణ్ణంగా తెలుసుకునేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఆ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ మానవ హక్కులపై ఎవరికి ఎటువంటి అనుమానాలు ఉన్న తమను సంప్రదిస్తే వాటి గురించి క్లుప్తంగా వివరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా జోనల్ కార్యదర్శి బాకూరి ఈశ్వరరావు, జిల్లా ఆర్గనైజర్ వంతల రామారావు, సత్తిబాబు, రాము, కొండబాబు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయినాధుని దేవాలయానికి ఆర్థిక సహకారం అందించిన ఎంవిఆర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మాడుగుల మండలం బోయకింత పాలెం గ్రామంలో శిరిడి సాయినాధుని దేవాలయ నిర్మాణానికి ముత్యాల ఇండస్ట్రీస్ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఎమ్.వి.ఆర్ చేస్తున్న అనేక సేవా కార్యక్రమంలు తెలుసుకొని స్వయంగా చూసి మా గ్రామ దేవాలయ పరిస్థితి గురించి తెలియపరచిన వెంటనే మాకు ఆర్థిక సహాయం అందజేశారని అన్నారు. ప్రభుత్వ ఎన్ని సంక్షేమ పథకాలు పెట్టిన కేవలం ఒక వ్యక్తి ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో మా పక్కనే ఉన్న గ్రామానికి అంబులెన్స్ సదుపాయం కూడా కల్పించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ఆరోగ్యపరమైన సమస్య ఉందని తెలియగానే ఫోన్ చేసిన వెంటనే ఇంటి ముందు వచ్చి అంబులెన్స్ ఆగుతుంది అన్నారు. అదేవిధంగా గ్రామంలో 80 కుటుంబాలు ఉన్నాయని తామంతా కలిసి చేతనైనంత వరకు షిరిడి సాయిబాబా ఆలయ నిర్మాణానికి కృషి చేశామని మా స్థాయి దాటిన వెంటనే మా సమస్యను ఎంవిఆర్ దృష్టికి తీసుకువెళ్లగాసహకారం అందించారని తెలిపారు. ఎల్లప్పుడు ఆయనకు మా గ్రామ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు .ఈ కార్యక్రమంలో మాడుగుల ఇన్చార్జి నాయుడు, ప్రణీత తదితరులు పాల్గొన్నారు

## గడపగడపకు మన ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని చౌడి వాడ సచివాలయం పరిధిలోని మల్లమ్మ పాలెం గ్రామంలో శనివారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ%శీ% కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూ డి ముత్యాల నాయుడు పాల్గొని గ్రామంలోని 228 ఇళ్లను సందర్శించి ప్రజలను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలను సందర్శించి నాడు నేడు ద్వారా నూతన భవనం ఏర్పాటుకి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పాఠశాల విద్యార్థిని ప్రభుత్వ విద్యావిధానంలో తీసుకుని వచ్చిన విధానాలను అనర్గళంగా ఇంగ్లీష్ లో చెప్పడంతో మంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేసి విద్యార్థినిని అభినందించారు.

23 లక్షల రూపాయలతో జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామంలో 167 కి గాను 137 ఇళ్లకు ఇంటి కులాయిలు ఏర్పాటు,అదనపు నీటి అవసరాల నిమిత్తం 10 వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణం. గ్రామంలో 15 జగనన్న గృహాలు మంజూరు చేశారు. డ్రైనేజీ, సి సి, రోడ్ల ఆధునీకరణ పనులకు నిధులమంజూరు.

అంగన్వాడి కేంద్రాల పరిశీలన పిల్లలకి అందిస్తున్న పౌష్టికాహారం , కేంద్ర నిర్వహణపై ఆరా తీశారు.

ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ ఎంపీడీవో శచిదేవి, మండల స్థాయి నాయకులు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎఫ్ ఐపివి టీకా పరిశీలన



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక టీకా షెడ్యూల్ లో ఈ సంవత్సరం నుండి అదనంగా చేర్చిన ఎఫ్ ఐపివి టీకా ను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి( డి ఐ ఒ ) డాక్టర్ టి. జగన్మోహనరావు ఈరోజు 25 , 26 వార్డుల్లో వైద్య సిబ్బంది నిర్వహించిన టీకా కార్యక్రమంలో పరిశీలించారు. ఈ సందర్భంగా డి ఐ ఒ మాట్లాడుతూ ఇంతవరకు ఎఫ్ ఐపివి 6 వారాలు , 14 వారాలు వయస్సు పిల్లలకు మొదటి , రెండవ డోసులు వేయడం జరుగుచున్నదని ఈ సంవత్సరం నుండి వైద్య ఆరోగ్య శాఖ సూచనలు మేరకు మూడవ డోసు 9 నెలలు నిండిన పిల్లలకు వేస్తున్నామని ఈ రోజు మండలంలో మొత్తం 25 మంది పిల్లలకు ఎఫ్ ఐపివి టీకా మూడవ డోసు వేయడం జరిగిందని తెలిపారు. మరియు టీకా నిర్వహణ రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైసర్స్ పుష్ప , జయ గౌడ్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సైలెక్స్ ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణ చెయ్యాలి



**పరవాడ,(విశాఖ సమాచారమ్):** పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మసిటీలో స్మైల్ క్స్ ఫార్మా లో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు పరిశ్రమల భద్రత ప్రమాణాలు లేక గతంలో ఇద్దరు.కార్మికులు ఇప్పుడు ఒక కార్మికుడు మృతి చెందారని మరో కార్మికుడు తీవ్ర గాయాల గురయ్యాడని ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు యాజమాన్యం భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే ఈ ప్రమాదం చోటుచేసుకుందని గని శెట్టి తెలిపారు యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి కారణంగా కార్మికులు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో కూడా ఈ పరిశ్రమలో పిఎఫ్ ఈఎస్ఐ 54 లక్షల రూపాయలు కార్మికుల డబ్బులు కాంట్రాక్టర్ మింగేశారు. ఇప్పటికైనా పరిశ్రమలో భద్రతా ప్రమాణాలపై అధికారులు భద్రత ఆడిట్ నిర్వహించాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

## పివి చలపతిరావుకు విశాఖ బీజేపీ ఘన నివాళి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బిజెపి వ్యవస్థాపక నేత, ఉమ్మడి ఏపి బిజెపి తొలి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ దివంగత పివి చలపతిరావు సంస్మరణ సభ బిజెపి జిల్లా కార్యాలయం ప్రాంగణంలో శనివారం సాయంత్రం జరిగింది. ఆయన మహెూన్నత వ్యక్తిత్వాన్ని, కార్యదక్షతను, పార్టీపట్ల నిబద్ధతను, నిరాడంబరతను వక్తలు ప్రస్తావించారు. ఆత్మీయత అనురాగాలకు ఆయన ప్రతీక అని, సిద్ధాంతాన్ని ఆచరించి చూపారనీ నివాళి అర్పించారు. పదవి ఉన్నా లేకున్నా ప్రతి ఒక్కరి గౌరవం పొందిన నాయకుడు చలపతిరావు అని అంజలి ఘటించారు. బీచ్ రోడ్లో చలపతిరావుగారి విగ్రహం ప్రతిష్టింపజేయాలని కోరారు. అడవాణి, వాజపేయి వంటి నేతల సరసన చేరిన పేరు చలపతిరావుగారిదని పేర్కొన్నారు. నేడు బిజెపి ఈ స్థాయిలో ఉన్నదంటే పివి చలపతిరావు వంటి రెండు మూడు తరాల నేతల త్యాగాలే కారణం అన్నారు. ప్రజలతో మమేకమైన నేతగా ఆయన నేటి కార్యకర్తలకు స్ఫూర్తి అవుతారన్నారు.

ఆయనతో ఆత్మీయంగా, పార్టీలో సన్నిహితులుగా మెలగిన పలువురు సీనియర్ నేతలు మాటాడారు.

ఎన్.గజపతిరావు, జె.పృధ్వీరాజ్, విశ్వహిందూ పరిషత్ వెంకటేశ్వరరావు, టి.సుబ్బిరామిరెడ్డి, జనార్దన్‌జీ, కోడూరి లక్ష్మీనారాయణ, కెఎస్ఎన్ మూర్తి, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు విష్ణు కుమార్ రాజు, సత్యారావు మాస్టారు, చెరువు రామకోటయ్య, సీనియర్ ఎడ్వకేట్ రామ్మూర్తి, రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు, నగర అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, కాశీ విశ్వనాధ రాజు, పివి నారాయణరావు, రమేష్ జైన్, పైడి వేణుగోపాల్, సుహాసిని ఆనంద్ తదితరులు ప్రసంగించారు.

### బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం కాంట్రాక్టర్లను దొంగల్లా తయారుచేస్తోంది

**అమరావతి:** ఏపీలో జగన్ ప్రభుత్వంపై ఏపీ హైకోర్టు ఇప్పటికే వివిధ అంశాలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. చివరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డీజీపీలను సైతం వివిధ కేసుల విచారణ సందర్భంగా హైకోర్టుకు పిలిపించింది. న్యాయమూర్తులను దూషిస్తూ వైసీపీ శ్రేణులు పెట్టిన పోస్టులపైన సైతం హైకోర్టు సుమోటోగా విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో మరోమారు జగన్ ప్రభుత్వంపై ఏపీ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఒక కేసును విచారించిన హైకోర్టు రూ.40 లక్షలు బకాయిలు కట్టలేదని గ్రానైట్ పరిశ్రమకు కరెంటు నిలిపివేశారని.. మరి కాంట్రాక్టర్లకు లక్షల కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని.. మరి ప్రభుత్వ పవర్ ను ప్రజలు ఎప్పుడు తీయాలని ఘాటు వ్యాఖ్యలు చేసింది.రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందుల్లేవని శాసనసభలో మంత్రులు ఘనంగా ప్రకటిస్తున్నారని హైకోర్టు గుర్తు చేసింది. మరి ఆర్థిక ఇబ్బందులు లేకపోతే కాంట్రాక్టర్లు ప్రభుత్వ ఉద్యోగులు పింఛనదార్లకు బకాయిలు ఎందుకు చెల్లించడం లేదని నిలదీసింది. బకాయిల కోసం కాంట్రాక్టర్లు కోర్టు మెట్లు ఎక్కాల్సిన దుస్థితి ఎందుకొస్తుందని ప్రశ్నించింది.బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం కాంట్రాక్టర్లను దొంగల్లా తయారుచేస్తోందని హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఎస్సీ కార్పొరేషన్కు కేటాయించిన నిధుల్ని నవరత్నాలకు మళ్లించే అధికారం ఎక్కడుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు సూటిగా నిలదీసింది. కార్పొరేషన్కు కేటాయించిన సొమ్ములో ఒక్క రూపాయి కూడా మళ్లించరాదని గతంలో తీర్పిచ్చామని గుర్తు చేసింది. తమ ఆదేశాలు మీరితే కోర్టుధిక్కరణే అవుతుందని స్పష్టం చేసింది.గ్రానైట్ పరిశ్రమ కార్మికులు రోడ్డునపడకుండా విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలన్న తమ ఆదేశాలను బేఖాతరు చేసినందుకు ఇంధన శాఖ ఉన్నతాధికారులను హైకోర్టు విచారణకు పిలిపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణకు హాజరైన ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఎస్పీఎస్) కె.విజయానంద్ సీపీడీసీఎల్ సీఎండీ జనార్దన్రెడ్డి సంబంధిత ఎస్ఈ సత్యనారాయణ ఈఈ సయద్ అబ్దుల్ కరీం తదితరులను హైకోర్టు నిలదీసింది. కోర్టు ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించింది. ఆయనపై సుమోటోగా కోర్టుధిక్కరణ కేసు నమోదు చేసి నోటీసులు పంపాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. కోర్టు ఆదేశాల అమలులో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని విజయానంద్ జనార్దన్రెడ్డి హామీ ఇవ్వడంతో విచారణను హైకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది. అబ్దుల్ కరీం తప్ప మిగిలిన అధికారులకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది.రూ.40 లక్షలకు పైగా బకాయిలు చెల్లించలేదనే కారణంతో ప్రకాశం జిల్లాకు చెందిన వీఎల్ గణపతి గ్రానైట్స్ పరిశ్రమకు అధికారులు విద్యుత్ సరఫరా నిలిపేసిన సంగతి తెలిసిందే. దీంతో గణపతి గ్రానైట్స్ హైకోర్టును ఆశ్రయించింది. విచారణ జరిపిన న్యాయమూర్తి.. పరిశ్రమపై పలువురు ఆధారపడి జీవిస్తుంటారని వారి జీవనాధారం దెబ్బతినకూడదన్న ఉద్దేశంతో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని డిసెంబర్ 16న మధ్యంతర ఉత్తర్వులిచ్చిన విషయం విదితమే. అయితే జనవరి 3న జరిగిన విచారణలో గ్రానైట్ పరిశ్రమ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. విద్యుత్తు పునరుద్ధరించలేదన్నారు. అంతేకాకుండా అధికారులు న్యాయస్థానంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కోర్టు దృష్టికి తెచ్చారు. వాటిని పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి.. జనవరి 6న హైకోర్టుకు హాజరై వివరణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

# అర్హులందరకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని జమాదులపాలెం గ్రామంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామంలోని గడపగడపకు వెళ్లి లబ్ధిదారులకు మంజూరైన పథకాలకు సంబంధించిన బ్రోచర్లను అందజేశారు. ప్రతి ఇంట అమర్నాథ్ కు పూలతో స్వాగతం పలికి, నీరాజనాలు అందించారు. అక్కడక్కడ వృద్ధులతో ముచ్చటించిన అమర్నాథ్ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? అని ప్రశ్నించారు. దానికి వారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉన్నంతవరకు మాకు ఇబ్బంది లేదని చెప్పారు. సాంకేతిక పరంగా ఇబ్బందులు ఎదురై పథకాలు అందరివారు తమ సమస్యను మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఆయన స్పందించి, అర్హులై ఉండి పథకాలు రానివారికి సచివాలయ సిబ్బంది సహకరించి పథకాలు అందేలా చూడాలని మంత్రి ఆదేశించారు. గ్రామంలో చిన్న చిన్న రోడ్లు, కాలువల సమస్యను పరిష్కరించాలని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ఈ సమస్యను వీలైనంత త్వరగా కొలిక్కి తీసుకురావాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు.

ఈ సందర్భంగా జమాదులపాలెంలో నిర్మించనున్న వైయస్సార్ జగనన్న ఇళ్ల కాలనీకి శంకుస్థాపన చేశారు. 134 మందికి ఇళ్ల పట్టాలను మంజూరు చేశారు. చామలవాకలో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లు పొడవైన నిర్మాణానికి మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. ఈ గ్రామంలో నాడు నేడు పథకం కింద అభివృద్ధి చేసిన పాఠశాలను మంత్రి అమర్నాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు అందుతున్న ప్రభుత్వ పథకాల ప్ల కార్డులతో మంత్రి అమర్నాథ్ కు స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా గ్రామానికి సమీపంలో ఉన్న రంగుబోలుగెడ్డ రిజర్వాయర్ ను మంత్రి సందర్శించారు. సుమారు 750 ఎకరాల ఆయకట్టుకు నీరదిస్తున్న ఈ రిజర్వాయర్ అభివృద్ధికి చేపట్టవలసిన పనుల గురించి స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ



పథకాలతో రాష్ట్రంలోని ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలతో బడుగు వర్గాల వారు పేదరికం నుంచి బయటపడ్డారని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మరింత చేరువడాన్ని చూసి విపక్షాలు అక్కసుతో విమర్శలు చేస్తున్నాయని మంత్రి అమర్నాథ్ అన్నారు స్త్రీ నిధి రుణం కింద 3 కోట్ల 62 లక్షల రూపాయలు చెక్ ను మంత్రి అమర్నాథ్ అందచేశారు...

ఈ కార్యక్రమంలో కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, కశింకోట జెడ్పీటీసీ దంతులూరి శ్రీధర్ రాజు, కశింకోట వైస్ ఎంపీపీ నమ్మి మీనా,జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, మలసాల కిషోర్, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు,గ్రామ సర్పంచ్ కరక రాజ్యలక్ష్మి శేషు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరక సోమినాయుడు, ఉప సర్పంచ్ గూడుపు అప్పల నాయుడు,ఎంపీటీసీ సభ్యులు గూడుపు లక్ష్మి రాజు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి,ఒమ్మి గంగి నాయుడు, బొట్ట రాజారావు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## వివేకానంద సంస్థలో అన్నదానం, వస్త్రదానం చేసిన ప్రముఖ సంఘ సేవకులు కె.వి. రమణారావు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ స్వామి వివేకానంద జయంతోత్సవాలు 3వ రోజు సందర్భంగా, ప్రముఖ పాత్రికేయులు కె.వి. శర్మ తండ్రి కె.వి. రమణా రావు 92వ పుట్టినరోజు సందర్భంగా , వివేకానంద సంస్థలో అన్నదానం వస్త్ర దానం నిర్వహించారు. సంస్థ ఆశ్రమ వాసులకు, చుట్టు ప్రక్కల ప్రజలకు దుప్పట్లు అందజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో శర్మ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

సందర్భంగా కె.వి. రమణకి సంస్థ సభ్యులు పాద పూజ చేసి, వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అప్పారావు గారు మాట్లాడుతూ 92 వ సంవత్సరంలో కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కె.వి రమణారావుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 78 లక్షల రూపాయలతో సంతబయలు ప్రాథమిక పాఠశాల అభివృద్ధి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 80 వార్డు పరిధిలో ఉన్న సంతబంయలు ప్రాథమిక పాఠశాలను 78 లక్షలతో అభివృద్ధి చేయనున్నట్టు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ అన్నారు. శనివారం ప్రాథమిక పాఠశాలలో సంత వేల ప్రాథమిక పాఠశాల లో పాల్గొని భూమి పూజ చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పాఠశాలలన్నీ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేశారన్నారు. విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి కార్పొరేట్ స్కూల్ దీటుగా విద్య అందిస్తున్నారని ఆమె అన్నారు.ప్రాథమిక పాఠశాల లో రిపేర్లు, అదనపు తరగతి గదు నిర్మించుటకు, ఆర్వో ప్లాంట్, నూతన టాయిలెట్ రూములు, ప్లే ఏరియా అత్యాధునికంగా నిర్మించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. 80 వార్డు ఇంచార్జ్ కొణతాల భాస్కర్ వైసీపీ నాయకులు. కర్రి శివ నారాయణ, కర్రి అప్పాజీ,చిన్న, నారాయణ, సతీష్,స్కూల్ హెచ్ఎం లలిత, స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ సిబ్బంది, విద్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో మౌళిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలో మౌళిక వసతుల కల్పనే ప్రథమ కర్తవ్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె జోన్-4, 28వ వార్డు పరిధిలోని నెహ్రూ నగర్, గవర్నర్ బంగ్లా ప్రాంతాలలో సుమారు రూ.23.40 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్రమాని విజయనిర్మల, వార్డు కార్పొరేటర్ పల్లా అప్పలకొండలతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి వార్డులో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 28వ వార్డులో ఇప్పటికే చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, నెహ్రూ నగర్ లో రూ.15.50 లక్షల వ్యయం తో సచివాలయం పై అదనపు భవన నిర్మాణా నికి, గవర్నర్ బంగ్లా ప్రాంతంలోని జెఎస్ఎం కోలనీలో రూ.7.90 లక్షల వ్యయంతో రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం జరిగిందని, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, త్వరలో విశాఖ నుండి పరిపాలన కొనసాగేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని చర్యలు తీసుకుంటున్నారని, ఇదే జరిగితే విశాఖ నగరం మరింత అభివృద్ధి చెంది ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ పల్లా దుర్గారావు, జోనల్ కమిషనర్ శివప్రసాద్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు రాపాకుల శ్రీను, రజక శ్రీనివాస్, బోండా వెంకటరమణ, సచివాలయం సెక్రటరీలు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసక్తిగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చరిత్రపై వక్తృత్వ పోటీలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ధైర్యసాలి అయిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ చరిత్ర, జీవిత అంశాలపై నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలను ప్రభుత్వ విశాఖ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ పోటీల్లో ఏ.ఎస్. రాజా మహిళా జూనియర్ కళాశాల విద్యార్థి చెన్నా ప్రణాళిక, పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని నేతాజీ జీవిత అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ ఆఫీసర్ గొర్లి మహేశ్వరరావు, పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ప్రొఫెసర్. జల్దీ విజయ భారతి, మహ్మద్ షఫీ లు వ్యవహరించారు. ఈ పోటీల్లో గొర్లి మహేశ్వరరావు మాట్లాడుతూ.. ఇంగ్లీష్, హిందీ భాషల్లో పోటీలను నిర్వహించామన్నారు. ఎంపికైన విద్యార్థులను ఢిల్లీ లోని భారత పార్లమెంటులో ప్రసగించేందుకు పంపుతామన్నారు. ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా బహుమతి ప్రదానోత్సవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం పరిపాలనాధికారి అల్లం రాంప్రసాద్, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తులసిరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ విజయసాయిరెడ్డి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): విశాఖ డైరీ చైర్మన్ తులసిరావు మృతి పట్ల రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. శుక్రవారం ఎలమంచిలి లోని తులసిరావు నివాసానికి విజయసాయిరెడ్డితో పాటు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి తులసిరావు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తులసిరావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. తులసిరావు కుమారుడు, విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్, కుమార్తె పిల్లా రమాకుమారిని విజయసాయిరెడ్డి ఓదార్చారు. తులసిరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో విశాఖ జిల్లా వైకాపా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, ఎంఎల్సీ వంశీక్రిష్ణ యాదవ్, వరుదు కళ్యాణి, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు తదితరులు ఉన్నారు.

# శ్రీదేవి ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఇసుకపల్లి గణేష్‌కుమార్ రాజు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీదేవి ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ గా ఇసుకపల్లి గణేష్ కుమార్ రాజు భాధ్యతలు స్వీకరించారు. సంస్థ వ్యవస్థాపకులు ఇసుకపల్లి రామకృష్ణ రాజు ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ ఎం.ఎస్.ఓ గా శ్రీదేవి డిజిటల్ సిస్టమ్స్ ప్రవేట్ లిమిటెడ్ వినియోగ దారులకు నాణ్యమైన ప్రసారాలను,ఇంటర్ నెట్ సేవలను అందిస్తోంది. విశాఖ బిర్లా జంక్షన్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ లోని ప్రధాన కార్యాలయంలో శ్రీదేవి రాజు కుమారుడు ఇసుకపల్లి గణేష్ కుమార్ రాజు భాధ్యతలు తీసుకున్నారు.ముందుగా శ్రీదేవి అమ్మవారికి పూజచేసి, తన తండ్రి ఇసుకపల్లి రామకృష్ణ రాజు చిత్ర పటం ముందు అంజలి ఘటించారు. శ్రీదేవి రాజు ఆత్మకు శాంతి చేకూరాలని సిబ్బంది తో కలసి కాసేపు మౌనం పాటించారు. అనంతరం భాధ్యతలు చేపట్టారు. సంస్థ నూతన ఎండీగా భాధ్యతలు స్వీకరించిన గణేష్ కుమార్ రాజుకు పలువురు ఆపరేటర్లు,పలు విభాగాల ఇంచార్జిలు,సిబ్బంది పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గణేష్ కుమార్ రాజు ప్రధాన కార్యాలయంలోని అన్ని విభాగాలకు వెళ్ళి సిబ్బందిని కలిశారు. తన తండ్రి ఇసుకపల్లి రామకృష్ణ రాజు ఆశయాలను నెరవేర్చడమే ప్రధాన లక్ష్యమని గణేష్ కుమార్ రాజు అన్నారు. శ్రీదేవి ఛానల్ కేబుల్ ఆపరేటర్లందరిది అని అన్నారు.వారి సహకారంతో సంస్థను మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు, ఆపరేటర్లకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.సిబ్బందికి పూర్తి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని చెప్పారు.అందరూ అంకిత భావంతో పని చేసి సంస్థను అభివృద్ధి చేద్దామని అన్నారు. కార్యక్రమంలో శ్రీదేవి న్యూస్ ఛానల్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ పెన్మెత్స సత్యనారాయణ రాజు,సంస్థ ప్రతినిధి గంగాధర్,పలు విభాగాల ఇంచార్జి, పలువురు ఆపరేటర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## పెంపకం దారులు పందులను స్వచ్ఛందంగా తొలగించండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య దృష్ట్యా పందుల పెంపకం దారులు స్వచ్ఛందంగా పందులను తరలించాలని జివిఎంసి కమిషనర్ పి. రాజా బాబు పత్రికా ప్రకటన ద్వారా శనివారం పందుల పెంపకందారులను హెచ్చరించారు. ఇప్పటికే నగరంలో పందుల నిర్మూలనకు జివిఎంసి ప్రత్యేక డ్రైవ్ ల ద్వారా నిర్మూలించడం జరుగుతుందని, పెంపకం దారులను పలుమార్లు ఇప్పటికే హెచ్చరించినప్పటికీ వారిలో ఎటువంటి మార్పు కనిపించటం లేదని, ఇకపై వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల పందులు మనుష్యులపై దాడికి పాల్పడుతున్నాయని, ఇండ్లలోకి దూరి వృద్ధులు, పిల్లలపై దాడి చేసే సంఘటనలు జరుగుతున్నాయన్నారు. అందుకు నగరం నుండి బయటకు పందులను స్వచ్ఛందంగా తరలించాలన్నారు. అంతేకాకుండా నగరంలో పశువులు, కుక్కలు కూడా అధికంగా ఉన్నందున పలువురు జివిఎంసి స్పందనలో ఫిర్యాదులు చేస్తున్నారని, వీధి కుక్కలను పట్టుకొని వాటికి ఆపరేషన్ తో పాటు వ్యాక్సినేషన్ కూడా ఎఎంఓహెచ్ ఆధ్వర్యంలో చేయడం జరుగుతుందన్నారు. పెంపుడు కుక్కలకు జివిఎంసి నుండి లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అలాగే పెంపుడు కుక్కలు రోడ్లపై మల, మూత్రాలు విసర్జించడం ద్వారా రోడ్లను అపరిశుభ్ర పరచరాదన్నారు, ఎవరైనా పెంపుడు కుక్కలను రోడ్లపై విచ్చలవిడిగా విడిచి పెట్టినట్లయితే, వారి నుండి అపరాధ రుసుం వసూలు చేస్తామని కమిషనర్ హెచ్చరించారు. అలాగే పశువులను రోడ్లపై రాత్రిపూట విచ్చలవిడిగా వదిలేస్తున్నారని, వాటి వలన కూడా అవి రోడ్లపై మల, మూత్రాలు విసర్జించడం ద్వారా వీధులు, రోడ్లు అపరిశుభ్రానికి గురవుతున్నాయన్నారు. రోడ్ల మధ్య సెంట్రల్ మీడియన్లలో ఉన్న మొక్కలను తినివేస్తున్నాయన్నారు. అంతేకాకుండా ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇకపై పశువుల పెంపకం దారులు పశువులను రోడ్లపై విడిచిపెట్టినట్లయితే జివిఎంసి అపరాధ రుసుం వసూలు చేయడం జరుగుతుందని, పశువుల పెంపకం దారులకు, యజమానులకు కమిషనర్ హెచ్చరించారు.

# ఎమ్మెల్సీ నామినేషన్ల చివరి తేదీకి 10 రోజుల ముందు వరకు ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ల జాబితాల డీ-నోవో తయారీలో సహకరించవలసిందిగా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి రాజకీయ పార్టీలను కోరారు. ఆర్ పి చట్టం 1950లోని సెక్షన్ 22 మరియు 23 నిబంధనల ప్రకారం ఓటర్ల జాబితాలు రోల్ కోసం ఉద్దేశించిన ఎన్నికలకు నామినేషన్లు పూరించడానికి చివరి తేదీ వరకు నిరంతర నవీకరణ చేయాలని చెప్పారు. అర్హులైన వ్యక్తులు ఎవరైనా నమోదు చేసుకోలేకపోయిన వారు ఫారం-18లో తమ దరఖాస్తులను దాఖలు చేసుకోవచ్చని, అభ్యంతరాలు ఉంటే ఫారం-7, సవరణల కోసం ఫారం-8లో దాఖలు చేయవచ్చని తెలిపారు. నామినేషన్ల చివరి తేదీకి 10 రోజుల ముందు వరకు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులు విశీలించ బడతాయన్నారుతుది ఓటర్ల జాబితాలు సీఈఓ ఆఫీస్ వెబ్‌సైట్ www.ceoandhra.nic.inలో అందుబాటులో ఉంటాయన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి పి. వెంకటరమణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బొడ్డేడ సూర్యనారాయణ (వైయస్సార్సీపి), బొలిశెట్టి శ్రీనివాసరావు (టిడిపి), సూరి శెట్టి భాస్కరరావు ( బిజెపి), శ్రీనివాసరావు, ఆర్. శంకర్రావు(సిపిఎం) వై.ఎన్. భద్రం (సిపిఐ), కొణతాల హరినాధబాబు (ఆమ్ ఆద్మీ పార్టీ) పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488